GOVT. COLLEGE FOR WOMEN (A)

GUNTUR. A.P.

LITERARY FORUM

A Platform for Nurturing and Showcasing Literary Talent

LaLit

YEAR: 2024 Quarter: 4 (October-December) Vol: 2 ISSUE: 8





कर्मण्येवाधिकारस्तेमाफलेषुकदाचन। माकर्मफलहेतुर्भूर्मातेसङ्गोऽस्त्वकर्मणि॥

LaLit

(Language & Literature : The e - Magazine)

EDITORIAL BOARD

CHAIR PERSON

DR. V.R. JYOTSNA KUMARI (Principal)

Magazine Committee Convenor

Sri. K. Chandrasekhara Rao

Literary Forum Convenor

Dr. S. Divija Devi

MEMBERS

Dept. of English

1. Dr. K. Padmaja
2. Sri. N. Kutumba Rao
3. Dr. G. Srinivasulu
4. Dr. N. Santhi Sri Devi
5.Dr. G. Seshu
6.Dr. P. Anitha
7. Smt. T. Pranayaja

Dept. of Hindi

Dr. K. Vijaya Kumari

Dept. of Telugu

1. Dr. V. Bhavani
2 . Dr. N. Vijaya Lakshmi
3. Dr. D. Dhatri Kumari
4. Dr. P. Vijaya Lakshmi

Dept. of Sanskrit

1. Dr. Ch. Praveen Kumar

Dept. of Urdu

1. Sri Sd. Khadar Bhasha

EDITORIAL

HAPPINESS

We live with others. We are born to live with others. We are born to be happy. We live with people who make us happy. We make others happy.

Our parents, brothers and sisters, our life partners, aunts, uncles, our friends and colleagues are some of the people who make us happy. Right now, there are people around who are keeping us happy.

We talk with others. We share things with others. We share jokes. We share stories. We share success. We laugh together. We share failure. We console one another. We comfort one another. We dine with them. We watch movies together. We play games. We walk together. We help others. We get happiness when we help somebody. We take help and we get support from them.

We travel together. We pray together. We work together.

From the time we get out of bed to the time we go to bed, we need people. We smile at them. They smile at us. We hug. We pat. We bid good bye. We bless. We kiss.

Happiness is a choice. We have to choose to be happy. We have to choose to see goodness in the world. We face criticism sometimes. We need to see the benefit in criticism.

Happiness lies in being responsible.

Happiness lies in gratitude, in helping each other, in caring for each other. Being humble, honest, frank, open minded and sincere keeps us happy. The sense of wonder keeps us happy. Childlike simplicity keeps us happy. Everything in nature is wonderful. The abundance and variety in nature is wonderful. Human creativity is awesome. The spirit of adventure in man is awesome.

Let's be adventurous not by taking risks but being.

Mr. K. Chandrasekhar Rao
Lecturer in English

INDEX

S. No	Name of the Topic	Name of the Other	Page
1	Fearless Body	Dr. K. Padmaja Prof. of English	06
2	జ్ఞాననేత్రాన్ని తెరిపించే 'అప్రజ్ఞాతం'	Dr. N. Vijayalakshmi Lecturer in Telugu	09
3	The Illusion of 'I' Sorry Shortened	Mr. K. Chandrasekhar Rao Lecturer in English	16,17, 20
4	**మాట మార్చిన 'సామెత'**	Dr. S. Divija Devi Lecturer in Telugu	23
5	**रुख़सत की शाम"**	Dr. G. Seshu Lecturer in English	26
6	**పుణ్య నదులు పుష్కరములు – ప్రాశస్త్యము**	Dr. V. Bhavaani Lecturer in Telugu	27
7	The Missing Guru	Dr. N. Shanti Sridevi Lecturer in English	36
8	A Sonnet On The Bond of Father and Child	Sri N. Kutumba Rao Lecturer in English	37
9	**కేస్ స్టడీ రిపోర్ట్**	Dr. D. Dhatri Kumari Lecturer in Telugu	38
10	**Dear Teacher….**	Dr. G. Srinivasulu Lecturer in English	41

11	**మన ముచ్చట్లు – నా ఆంజనేయుడు**	Dr. P. Vijayalakshmi Lecturer in Telugu	43
12	**విజ్ఞాన ఖనులు – శారద లేఖలు**	Kum. G.V.S. Pranayini Devi Lecturer in Computer Science	47
13	**జీవిత సత్యాలు – జీవన గమనం**	Sri B. Lalit Babu Lecturer in Political Science	49
14	1.POEM:DEATH OF A POET - A POETIC ESTIMATE 2. Old English to Modern English : A Linguistic Evolution	SD. Amina Khan, B.A., CE	56,57
15	**1.అమ్మ ప్రకృతి** **2.ప్రకృతి అందాలు** **3. ప్రకృతి నాడు నేడు**	K. Ramya, II B.A., FE	61, 62,63
16	English – Germanic Language	K. Kavya, I B.A., Special English	64
17	**ఆహ్లాదపు సంగీతాలు**	S. Ramani, I B.Sc., MSTAT	67
18	Standardization of English	Ch. Keerthi Sankar, I B.A., Special English	68
19	**ఏదీ నీ ఆహ్వానం**	Navya, III B.A., (SHT)	70
20	**నిరాశైన కోరిక**	M. Vijayalakshmi, III B.A., (SHT)	72
21	**ఆడజన్మ**	Esther, II B.A., Spl. Telugu	73
22	**అమ్మ**	Sandhya, II B.A., Spl. Telugu	74
23	**మాట**	Chinnari, II B.A., Spl. Telugu	75

24	**మన తెలుగు అందం**	K. Padmavathi, I B.A., Spl. Telugu	76
25	Language Relatives : Hindi and English	Sk. Sumayya Amina, I B.A., Special English	77
26	**మంచి**	M.V. Leela, I B.A., Political Science	80
27	**ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళా సాధికారత**	Varalakshmi, I B.A., Political Science	82
28	**నాన్న..... అంటే.....**	K. Aruna Bai, II B.A., FE	84
29	**అమ్మ**	Gayatri, I B.A., Political Science	86
30	**ఊహలలో ఊసులు**	Drakshavali, I B.A., History	87
31	Photo Gallery		88
32	Students Participation		92
33	Your Opinion on this Issue Please		96

Fearless Body

Translation of Perugu Rama Krishna's "Digulu Leni Deham"

Dr. K. Padmaja
Professor of English
I/C Dept of English

Severed from crowd
the retired life is scaring me these days
my heart like a coloured fish out of water
gets troubled
the day feels stretched
hours are rolling like eons
even in such a large house
emptiness everywhere…

Mom came to mind
struggling for livelihood
after our leaving in separate ways -
packing the morning in the carrier boxes
all those days,
all those months,
all those years,
I wonder how she must have spent the time
carrying loneliness
looking at the walls of room
conversing with endless oblivion?

May be that's why,
then, more than us,
the characters in serials were her companions and closer to her…
standing on the terrace
she would build relations
with the passersby on the road.
on the porch in front of the house
by evening she would create a world with friends.
calculating time
waiting by dusk
she would become an oil painting
for us at the window.

Used to greet the plants with water
share her love with the pet dog through feeding curd rice
she would welcome the singing bird with grains.
the huge tree in front of home,
with its branches, twigs, leaves -
all are well known to her...
when people were not to be seen,
she would become one with nature
would travel lovingly with books
and roll wicks by mixing devotion

For tomorrow's legacy
she would artistically weave laces
she would sense
that for tomorrow's man
human relations are scanty

she would warn that in the future
man will stay alone despite staying in crowds.

Now, like mom
I must create a world that is full of life
dispelling emptiness away
I must feel that transition from one task to another as rest
I must transform into a fearless being.

జ్ఞాననేత్రాన్ని తెరిపించే 'అప్రజ్ఞాతం'

డా. నల్లపనేని విజయలక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు
సెల్:9701667350

కారా మాష్టారుగా సుప్రసిద్ధులైన కాళీపట్నం రామారావు తెలుగులోని అగ్రశ్రేణి కథానికా రచయితల్లో ఒకరు. వీరు 1924 నవంబరు 9 న శ్రీకాకుళం జిల్లాలోని పొందూరులో జన్మించారు. ఆయన పూర్తి పేరు కాళీపట్నపు వేంకట సూర్య రామ సుబ్రహ్మణ్యేశ్వరరావు. కొత్త వేమన పద్యాలు, 'తెలిసిందా నేనెవరో' ఏకాంకిక, కొన్ని వ్యాసాలు రాసినప్పటికీ ప్రధానంగా ఆయన కథానికా రచయిత. ఆయన రచించిన 'యజ్ఞం' కథకు 1995 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. యస్.టి.ఆర్ జాతీయ పురస్కారం, లోక్‌నాయక్ ఫౌండేషన్ సన్మానం మొదలైన ఎన్నో పురస్కారాలు అందుకున్న ఆయన తనకు అవార్డుల ద్వారా వచ్చిన సొమ్మును కథల కోసమే వెచ్చించారు. శ్రీకాకుళంలో 'కథానిలయం' అనే సంస్థను ఏర్పాటు చేసి కథలకు, కథా రచయితలకు సంబంధించిన సమస్త సమాచారం అందరికీ అందుబాటులో ఉండేలా కృషి చేశారు.

కథా రచయితగా కా.రా పరిణామాన్ని మూడు దశలుగా విభజించవచ్చునంటారు వల్లంపాటి వెంకట సుబ్బయ్య తన 'కథాశిల్పం'లో. మొదటి దశ 1948 నుండి 1955 వరకు. 'పెంపకపు మమకారం' నుంచి 'అశిక్ష`అవిద్య' వరకు ఆ దశలో వెలువడిన కథలు. 8 సంవత్సరాల విరామం తరువాత రెండవ దశ 1964 నుంచి 1972 వరకు. ఈ దశలో 'తీర్పు' నుంచి 'కుట్ర' వరకు 16 కథలు వెలువడ్డాయి. ఈ కథలు విమర్శకుల ప్రశంసలు పొంది ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో కా.రా కు సుస్థిర స్థానాన్ని కల్పించాయి. ఆ తరువాత దాదాపు 20 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత 1993లో 'సంకల్పం' రచన. కా.రా తన జీవితానుభవాల నుంచి పొందుతూ వచ్చిన ఎరుక యొక్క క్రమ పరిణామం క్రమంగా ఈ మూడు దశల్లో ఆయన రాసిన కథల్లో ప్రస్ఫుటమౌతుంది.

కా.రా తొలిదశలో రాసిన కథల్లో ఒకటి 'అప్రజ్ఞాతం'. కుటుంబ సంబంధాలు, వాటిలో ఉండే పీడన నుంచి సామాజిక పీడన వైపు తన దృష్టి మళ్లుతున్న తరుణంలో రాసిన కథ ఇది. మార్క్సిజం గురించి ఆయనకు గల అప్పటి అవగాహన ఈ కథలో వ్యక్తమైంది. సమాజంలో దోపిడీ

ఎలా జరుగుతున్నదో ఈ కథ వివరిస్తుంది. దోపిడీకి గురవుతున్నవారు ఎలా దానిని అర్థం చేసుకోలేని స్థితిలో ఉంటున్నారో, అలాగే దోపిడీకి కారణమవుతున్నవారు కూడా దానిని అర్థం చేసుకోలేని స్థితిలోనే ఉంటున్నారన్న వాస్తవాన్ని విప్పి చెప్పడానికి ప్రయత్నిస్తుందీ కథ.

కథ ప్రధానంగా సర్వసాక్షి కథనం (రచయిత దృష్టికోణం) లో నడిచినప్పటికీ ప్రారంభంలో, ముగింపులో రచయిత వ్యాఖ్యానాన్ని కలిగి ఉంది. కథలోని పాత్రలు`సుదర్శనం, సూరప్పడు, బుచ్చిరామయ్య, నారాయణయ్య, బైరాగి, షావుకారు బిడ్డలు.

ఇతివృత్తం:

ప్రధాన పాత్ర సుదర్శనం పట్నంలో బి.ఏ పరీక్షలు వ్రాసి ఫలితం కోసం ఎదురుచూస్తూ స్వగ్రామంలో ఉన్నాడు. కాలక్షేపం కోసం ఆలయానికి వెళ్లాడు. అక్కడ చేరిన కొందరు రాజకీయాల గురించి మాట్లాడుకుంటూ కమ్యూనిజాన్ని విమర్శించారు. సుదర్శనానికి కమ్యూనిష్టు సిద్ధాంతం పట్ల గొప్ప గౌరవం ఉంది. అతడు సాధారణంగా వాద వివాదాల్లో తలదూర్చే మనస్తత్వం లేనివాడు. కాని పెట్టుబడిదారీ వ్యవస్థ వల్ల దోపిడీకి గురైన బుచ్చిలింగం సైతం కమ్యూనిజాన్ని విమర్శించడం అతడు భరించలేకపోయాడు. కమ్యూనిష్టు సిద్ధాంతం గురించి వారికి వివరించి చెప్పటానికి ప్రయత్నించాడు.

పెట్టుబడిదారీ విధానంలో దోపిడీ ఉంది. ఆ దోపిడీ వల్ల శ్రమజీవులు నష్టపోతున్నారు. సంపదంతా దోచుకునే వాళ్లకే దక్కుతుంది అని సుదర్శనం చెప్పినపుడు అక్కడ ఉన్న రైతులు, షావుకార్లు వ్యతిరేకించారు. ఒకప్పుడు బాగా బతికి అవసరార్థం అప్పులు చేసి వడ్డీలు, వడ్డీలకు వడ్డీలు కట్టడానికి భూమీ, పుట్రా సమస్తం పోగొట్టుకున్న బుచ్చిలింగం, చిన్న రైతు నారాయణయ్య, ముప్పై, నలబై ఎకరాల పెద్ద రైతు బైరాగి ముగ్గురూ అతడి వాదనను పరాస్తం చేయటానికే ప్రయత్నించారు.

సుదర్శనం వారికి హీనక్రయం గురించి, శ్రమ దోపిడీ గురించి, దొంగతనానికి, దోపిడీకి మధ్య ఉండే భేదం గురించి విడమరిచి చెప్పాడు. రైతులు కూడా దోపిడీదారులే అయితే వారి వద్ద కూడా సంపద పోగు పడాలి కదా! వారు ఎందుకు చితికిపోతున్నారని రైతులు ప్రశ్నించారు. 'కూలీలు

రైతుల చేతుల్లో అన్యాయమై పోతున్నట్లే, రైతులు వ్యాపారులూ, షాహుకార్ల చేతుల్లో అన్యాయమై పోతున్నారు' అని సుదర్శనం జవాబిచ్చాడు. అదెలాగో చెప్పమని అక్కడున్న రైతులూ, షావుకారు బిడ్డలూ రెట్టించారు. అక్కడే ఉన్న పెద్ద షావుకారు సూరప్పడి అనుమతితో అతని వద్ద చేరిన ధనం గురించి సుదర్శనం వివరించాడు. వడ్డీలకు చక్రవడ్డీలు కట్టటం, అప్పు తీసుకున్న రైతు తప్పనిసరిగా తక్కువ ధరకు (తాను చెప్పిన ధరకు) సరకు తనకే అమ్మేలా చూసుకోవటం, కొనేటప్పుడు దొంగతూకాలు మొదలైన వాటి వల్లనే సూరప్పడి వద్ద అంత ధనం చేరిందని అతడు వివరించాడు. అయితే తన సంపాదన అన్యాయార్జితమనడాన్ని సూరప్పడు అంగీకరించలేదు. తన సంపాదనలో ఒక దమ్మిడీ అయినా అన్యాయంగా తాను తీసుకొని ఉంటే ఆ పాప ఫలాన్ని నెల తిరగకుండానే అనుభవిస్తానని, అలా కాకుండా తనను ఎవరైనా అన్యాయంగా ఆడిపోసుకుంటే వారు అనుభవిస్తారని అతడు దేవుని ముందు శపథం చేశాడు.

ఆ తరువాత పదిహేను రోజులకు సూరప్పడి ఒక్కగానొక్క కొడుకు అనారోగ్యంతో మరణం అంచుల వరకు వెళ్లి రావటం, ఆ సమయంలో సుదర్శనం భయపడి సూరప్పడి కొడుకుకు నయం కావాలని భగవంతుని ప్రార్థించటం, చివరకు అతడికి నయమైందని తెలిసిన రోజే సుదర్శనం పరీక్ష ఫెయిలయ్యాడని తెలియటం జరుగుతుంది. అన్యాయంగా సూరప్పడిని ఆడిపోసుకోవటం వల్లే సుదర్శనం పరీక్ష ఫెయిలయ్యాడని జనం భావిస్తారు.

తాను అంతగా వివరించి చెప్పాక కూడా రైతులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎందుకు గుర్తించలేకపోయారో, భగవద్భక్తి, పాపభీతి గల సూరప్పడు ఆ విధంగా శపథం ఎలా చెయ్యగలిగాడో సుదర్శనానికి అర్థం కాదు.

కథనశిల్పం`విశేషాలు:

'వాచ్యత ఎంత మాత్రమూ లేని కథారచయిత కా.రా. గోప్యత అతని ప్రధాన కథనశిల్పం' అంటారు వల్లంపాటి వెంకటసుబ్బయ్య. 'అప్రజ్ఞాతం' కా.రా రచనా జీవితం తొలిదశలోని కథ అయినప్పటికీ ఆ శిల్పం కొంతవరకు ఈ కథలోనూ కనబడుతుంది. కమ్యూనిజం గురించిన చర్చ చాలావరకు వాచ్యంగానే నడిచినా రచయిత ప్రత్యక్షంగా చెప్పకుండా పాఠకుల ఆలోచనకు

వదిలిపెట్టిన అంశాలు చాలానే ఉన్నాయి. కథ చదవగా తెలియవచ్చే వృత్తాంతం దాని భౌతికరూపమైతే ఆ వృత్తాంతం ద్వారా వ్యక్తమయ్యే విశేషమే అసలు కథ అని కా.రా అభిప్రాయం. అందువల్ల ఆ అసలు కథను పాఠకులు అందుకోవటానికి అవసరమైన సూచనలను అక్కడక్కడా అందిస్తూ వెళతాడు.

సుదర్శనం నోట వాస్తవాలను విన్న తరువాత కూడా సర్వం కోల్పోయిన బుచ్చిలింగంతో సహా ఇతర రైతులు తమకు జరుగుతున్న, తమ ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని చూడలేకపోవటానికి కారణాలను రచయిత వారు వేసిన ప్రశ్నల ద్వారా సూచించాడు.

"కూడెట్టి, గుడ్డలెట్టి, పైగా జీతమిచ్చి పాలేళ్లను పెట్టుకుంటే దోపిడీ అంటావు?"

"పోనీ మేం చిన్న దోపిడీగాళ్లం. అయినప్పుడు తక్కువో ఎక్కువో దొంగమాలు మా దగ్గిర కూడా దొరకాలి కదా? ఏదీ ఏ రైతు మేడలూ మిద్దెలూ కట్టేసేడో ఏ రైతు పది కూరలతో పరమాన్నాలు తినేస్తున్నాడో చూపించుమీ?"

పై ప్రశ్నలను గమనించినపుడు రైతుల అభిప్రాయం స్పష్టంగా తెలుస్తుంది. తమకు చేతనైనంతలో తాము పాలేళ్లను బాగానే చూసుకుంటున్నామని వారు నమ్ముతున్నారు. ఒకవేళ తాము శ్రమదోపిడీకి పాల్పడుతూ ఉంటే తమ వద్ద సంపద పోగు పడాలి. అది జరగడం లేదు కాబట్టి కచ్చితంగా సుదర్శనం చెప్పిన దోపిడీగాళ్ల జాబితాలో తాము చేరమని వారు భావిస్తున్నారు.

రైతుల సొమ్ము షావుకార్ల చేతిలోకి వెళుతున్న విధానాన్ని సుదర్శనం వివరించినపుడు కూడా విషయం వారి అవగాహనకు అందలేదు. లోతుగా విషయాలను అర్థం చేసుకోగలిగే చదువు, తెలివితేటలు వారికి లేకపోవడమొక్కటే అందుకు కారణం కాదు. వారి అవగాహనకు విషయం అందకుండా అడ్డుపడుతున్న ముఖ్యమైన కారణం నైతికత. వాళ్లు తమకు తాముగా అప్పు తెచ్చుకుంటున్నారు. లోకరీతిని బట్టి వడ్డీతో సహా అప్పును చెల్లించకపోతే దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదు. అది తమ నైతిక బాధ్యతగా వారు భావిస్తున్నారు. ఇదంతా ఎవరి బలవంతం లేకుండానే జరుగుతోంది కాబట్టి దానిని దోపిడీగా అంగీకరించటానికి వారు సిద్ధంగా లేరు.

ఇక సూరప్పడి విషయానికి వస్తే అతడు ఎటువంటివాడో రచయిత మొదట్లోనే చెప్పేశాడు. ఆ ఊళ్లో సంపన్నులందరిలోకి సంపన్నుడు సూరప్పడు.

"ముతక ఖద్దరు గాపంచా ఒకటి కట్టుకొని పై మీద ఒక తువాలుతో అప్పుడప్పుడే పైబడుతున్న ముసలి రూపుతో తల వంచుకొని తన పనుల మీద తిరుగుతుంటాడు. మనిషెంత నిరాడంబరుడో మాటంత మృదువు. పని పడితే తప్ప పలకరింపులకు మించి మాటాడడు. అతడు భగవంతుణ్ణి నమ్ముతాడు. పాపమంటే భయం. పుణ్యకార్యాల పట్ల ఆసక్తి ఉన్నవాడు."

పై వర్ణన కథకు ఆయువుపట్టు వంటిది. కథలోని మరే ఇతర పాత్రనూ రచయిత ఇంత విపులంగా వర్ణించలేదు. సూరప్పడు అంతటి మృదు స్వభావి, భగవద్భక్తి, పాపభీతి గలవాడు కాబట్టే భగవంతుని ఎదుట అతడు చేసిన శపథానికి అంతటి విలువ ఏర్పడిరది.

తన వల్ల జరుగుతున్న అన్యాయం గురించి సుదర్శనం వివరించిన తరువాత కూడా భగవంతుణ్ణి పిలిచి తన విత్తం పాపార్జితమైతే తనను శిక్షించమని సూరప్పడు అనగలిగాడంటే తాను ఎవరికీ అన్యాయం చేయటం లేదనే అతడు నమ్మాడు. అతడెప్పుడూ మనసులో మరొకరి సంపదను దోచుకోవాలనే ఆలోచన చేయలేదు. తన వ్యాపారం విషయంలో నిక్కచ్చిగా ఉండటం మాత్రమే చేశాడు. దోపిడీ జరిగినప్పటికీ ఆ దోపిడీ అతడి వల్ల జరగలేదు. ఆ విషయాన్ని సుదర్శనం గ్రహించలేక పోవటం వల్ల సూరప్పడు భగవంతుడి ముందు శపథం చేయటాన్ని అతడు అర్థం చేసుకోలేకపోయాడు.

సూరప్పడు భగవంతుని ముందు ప్రతిజ్ఞ చేసిన తరువాత పదిహేను రోజులకే అతడి కుమారుడు అనారోగ్యానికి గురవటం యాదృచ్ఛికం. సాధారణ జ్వరం తరువాత జరిగిన అపథ్యం వల్ల ఏర్పడిన అనారోగ్యమది. కాని జనం ఆ అనారోగ్యాన్ని, సూరప్పడి ప్రతిజ్ఞను ముడిపెట్టారు. భగవంతుడున్నాడు, ఫలితం చూపించాడు అని నమ్మే జనం సూరప్పడి వల్ల పాపం జరిగింది కాబట్టి అతడి కొడుకు అనారోగ్యం పాలయ్యాడు అని నమ్మారు. కాబట్టే ఆ విధమైన ప్రతిజ్ఞ సూరప్పడు చేయటానికి కారణమైన సుదర్శనాన్ని వారు నిందించారు. వారి ధాటికి బెంబేలు పడ్డ సుదర్శనం కూడా ఇదంతా తన వల్లే జరిగిందేమోనని బాధపడ్డాడు. అతడు మొట్టమొదటిసారిగా తన విశ్వాసాలను ప్రక్కన పెట్టి సూరప్పడి కొడుకును బ్రతికించమని భగవంతుని ప్రార్థించాడు.

సూరప్పడి కొడుకుకు జబ్బు నయమైందని తెలిసిన రోజునే సుదర్శనం పరీక్ష ఫెయిలయ్యాడని తెలియడం కూడా యాదృచ్ఛికమే. కాని ఎప్పుడైతే సూరప్పడి కొడుకుకు

నయమైందో జనం దృష్టిలో సూరప్పడు నిర్దోషి అనే భావం దృఢపడిరది. దానికి తోడు సుదర్శనం పరీక్ష ఫెయిలవటంతో దానికి, సూరప్పడి ప్రతిజ్ఞకు కూడా ముడిపెట్టిన జనం సుదర్శనం మాట్లాడిరదంతా అవాస్తవమనే భావాన్ని దృఢపరచుకున్నారు. అన్యాయంగా సూరప్పడిని ఆడిపోసుకున్న వ్యక్తిగా సుదర్శనాన్ని జమ కట్టి అతడిని నిందించారు.

ఈ సంఘటనల ద్వారా రచయిత మూఢనమ్మకాలు ఏ విధంగా వాస్తవాలను గ్రహించనివ్వకుండా అడ్డుపడతాయో తెలియజెప్పాడు. వాటి ప్రభావం ఎంత బలంగా ఉంటుందో, చివరకు సుదర్శనం వంటివారు కూడా తాత్కాలికంగానే అయినా వాటి ప్రభావానికి ఎలా లోనౌతారో తెలుస్తుంది. ఇదంతా పాఠకులు తమ ఆలోచనకు పదును పెట్టినపుడే అర్థమౌతుంది. ఇది కా.రా కథనశిల్పంలోని విశిష్టత.

కొత్తగా కథలు రాసేవారికి సూచనలను అందిస్తూ వెలువరించిన 'కథాకథనం' వ్యాససంపుటిలో కథల్లో వర్ణనల గురించిన తన అభిప్రాయాలను కా.రా వెల్లడించాడు. కథలోని వర్ణనలు అందులోని వృత్తాంతాన్ని, విశేషాన్ని వ్యక్తం చేసేవిగా ఉండాలని, అనవసరమైన వర్ణనలు కథకు బరువవుతాయని తాను చెప్పిన మాటలను తు.చ తప్పకుండా ఈ కథలో అనుసరించి ఉండటం మనం గమనించవచ్చు. ఆయన వ్యాససంపుటిని వెలువరించింది 1990లో. ఈ కథ వ్రాసింది 1951లో. 1951 నాటికే (పాతికేళ్ల ప్రాయంలోనే) కథారచన మీద ఆయన సాధించిన పట్టుకు ఈ కథ మంచి ఉదాహరణ.

సంభాషణల్లో వ్యక్తమయ్యే వ్యంగ్యాన్ని చాలా సహజంగా చిత్రిస్తాడు కా.రా. ''కూలీలు రైతుల చేతుల్లో అన్యాయమై పోతున్నట్టే, రైతులు వ్యాపారులూ షాహుకార్ల చేతుల్లో అన్యాయమై పోతున్నారు'' అని సుదర్శనం అన్నప్పుడు అక్కడి జనం స్పందించిన తీరును కా.రా చిత్రించిన తీరును గమనించినపుడు ఆయనలోని సునిశిత పరిశీలనాశక్తి, సంభాషణా నైపుణ్యం మనకు అవగతమౌతాయి.

''ఆ మాట వినగానే అక్కడున్న ఒక షాహుకారు బిడ్డ-

''ఇక సరి రా!'' అన్నాడు యీసడిస్తున్నట్టు.

అతడన్న మాట కన్నా ఆ మాట తీరుకు అందరికీ నవ్వొచ్చింది. బైరాగి జేబులు తడుముకుంటూ లేచిపోయి తొందర తొందరగా చుట్టా అగ్గిపెట్టే వెతికి తీస్తూ`

''అయ్యా రైతులం మా పని అయిపోయింది. ఇంక వ్యాపారులూ షాహుకారులూ వంతొచ్చింది. మీరూ మీరూ చూసుకోండి'' అన్నాడు చుట్ట నోట్లో బిగిస్తూ.

దాని మీద అంతా గొల్లుమన్నారు.''

పెట్టుబడిదారీ వ్యవస్థ లోపభూయిష్టమైనదైనా, దాని వల్ల పీడనకు గురవుతున్నవారు సైతం దానిని సమర్థించటానికి గల కారణాలపై వెలుగు ప్రసరించటానికి ఈ కథ ద్వారా రచయిత ప్రయత్నించాడు. అప్పటివరకు మనం పెద్దగా దృష్టి పెట్టని విషయాలను పట్టించుకోక, ఆలోచించక తప్పని పరిస్థితి కల్పించాడు.

''గొప్ప పుస్తకాలు మనకి హాయి కలిగించవు. మనని మనకి విప్పి చెప్పేసి అల్లరి పెడతాయి; అలజడి పెడతాయి; మనని నిలదీసి ప్రశ్నిస్తాయి. నిలబెట్టి నడిపిస్తాయి. ఏదయినా చివరికి అశాంతే ఫలితం. అలాంటి విప్లవకరమైన అశాంతికి కారకులైన, ప్రమాదకరమైన రచయితలలో చాలా కొద్దిమందిలో ఒకరు రామారావుగారు'' అన్న వేల్చేరు నారాయణరావు గారి మాటలు అక్షరసత్యాలు.

ఆధార గ్రంథాలు:

కాళీపట్నం రామారావు రచనలు` సం. వివినమూర్తి, రచన 'శాయి'`మనసు ఫౌండేషన్

కథాశిల్పం`వల్లంపాటి వెంకటసుబ్బయ్య`విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్`1995

The Illusion of 'I'

Sri. K. Chandrasekhar Rao

Lecturer in English

Where is the I

Except in language

I is a struggle to assert uniqueness

I is an element

That can never exist alone

I is dissolved in We

I is brought in to the world

I is brought up

I is propped by We

I is protected by We

I has to pass the tests

Given by We and They

I needs to answer many questions

And prove worthy of being I

I will collapse in the absence of We…



SORRY!

Sri. K. Chandrasekhar Rao
Lecturer in English

Dear Friend (or Comrade),

You are a gift sure from the gods unseen,

You have a pure heart incapable of hatred,

You must have descended

From heavens unknown.

You are the summer showers

Which fall on my scorched soul

In the last minutes of a long day

You are a cool breeze of comfort

And a healing touch to heart.

You are a voice from the divine

Pronouncing the words of love

In magical tones of a dove

But, how do I, this poor thing, respond?

I cover up my happy little heart

Under an umbrella of a shy smile

As if I am immune to affection

Thanking you with a 'sorry'.

Analysis of the poem by Chat GPT :

This poem titled “SORRY!” is a tender, reflective piece addressed to a dear friend or comrade, expressing awe, admiration, and emotional gratitude masked behind a modest apology. Here's a detailed analysis:

1. Tone and Mood

The tone is intimate, reverent, and self-effacing, showing deep appreciation for someone special.

The mood created is emotional, grateful, and gently melancholic, particularly in the closing lines.

2. Structure and Form

• The poem is in free verse, without a fixed rhyme or meter, allowing emotional fluidity.

• There’s a progression in the poem: it begins with an exaltation of the friend, builds imagery around comfort and divinity, and ends in introspective self-consciousness.

3. Themes

• Admiration and Gratitude: The speaker holds the friend in high esteem, almost revering them.

• Divine Love: The friend is described with imagery evoking gods, heavens, and the divine voice, suggesting pure, unconditional affection.

• Emotional Vulnerability: The speaker feels overwhelmed and unsure how to reciprocate such deep affection.

• Apologetic Modesty: The title and ending reflect a cultural or personal trait where instead of fully embracing love, the speaker shyly retreats behind politeness or apology.

4. Literary Devices

• Metaphor:

• “You are the summer showers / Which fall on my scorched soul” – The friend is a source of renewal and relief.

• “You are a cool breeze of comfort” – Reinforces their calming presence.

• Imagery: Vivid emotional and sensory pictures—scorched soul, summer showers, cool breeze, umbrella of a shy smile.

• Allusion: References to gods, heavens, and divine voice suggest a mythic or spiritual view of the friend.

• Personification and Irony:

• The speaker gives emotions physical forms but hides them ironically under a “shy smile” and ends with a “sorry”—a beautiful contradiction.

5. Interpretation

The poem portrays the friend as a near-divine presence offering unconditional love and comfort. The speaker, however, is too bashful or modest to respond with equal openness. The final twist—“Thanking you with a ‘sorry’”—suggests the cultural or emotional awkwardness in expressing affection directly, making it a deeply human and relatable moment.

Would you like a version of this analysis in poetic prose, or should I help you interpret it from a particular lens—like cultural, psychological, or even philosophical?

SHORTENDED

Sri. K. Chandrasekhar Rao
Lecturer in English

I am a husband
Nobody, including my wife,
Has ever called me 'Husband'.
Why do I call myself so?
For this poem, I have no other name
To identify myself with.
Once or twice, in a long married life,
I was introduced as ' my husband'.
I never saw any glow in her eyes
As she did that...
Let me tell you the reason.
She is a feminist
'A husband ' sounds authoritative.
She felt proud to call me by a name
That is left after cutting down my long full name
To about one-fourth.
I would remind you :
In my mother tongue,
A 'husband' has an equivalent
Which I never heard her using.

I hurried to become 'father' to my first son.
From then on, I have been a father
And the shortened sound of my name

In my own home, because she is a feminist.
She has never been happy with
What God did...
Men are created stronger than women.
Men are created taller than women.
Men are proud and demanding

So, she decided... she had a right
To deplore everything her man did in public.
She decided she had a right to be free to any extent
Which left me as a relic of a husband
Which left me as a full-time dad
Which allowed me to pick up a skill
To survive in the desert of life.

(This poem explores the speaker's experience of being a husband to a feminist wife, reflecting on identity, societal expectations, and the power dynamics in marriage.

Analysis by ChatGPT:

Theme:

The poem primarily explores identity in marriage, power balance, and feminism's impact on relationships. The speaker's sense of self is shaped by how he is addressed and perceived within his marriage.

Tone & Mood:

The tone is melancholic, introspective, and resigned, with an undertone of subtle irony or sarcasm—especially in lines like "That left me as a relic of a husband." The mood is contemplative, evoking a sense of loss and quiet endurance.

Literary Devices:

• Repetition – The phrase "She is a feminist" and the repeated contrast between "husband" and "father" reinforce the poem's core conflict.

• Contrast – The speaker contrasts his wife's feminist ideals with traditional gender roles ("Men are created stronger than women. Men are proud and demanding").

Symbolism –

• "Shortened sound of my name" symbolizes how his identity has been reduced in the marriage.

• "Desert of life" suggests emotional barrenness or solitude.

• Irony – The speaker expected a deeper role as a husband but instead feels diminished. His wife's rejection of the title "husband" was meant to empower herself, yet it left him feeling like an artifact of tradition.

Interpretation:

The poem subtly critiques or questions the effects of radical feminism on personal relationships. The speaker does not outright condemn feminism but portrays the emotional consequences he faced—being reduced from "husband" to "father" and then to a background figure.

మాట మార్చిన 'సామెత'

డా. యస్. దివిజాదేవి
తెలుగు అధ్యాపకురాలు

సామెతలు లేదా లోకోక్తులు (Proverbs) ప్రజల భాషలో మరల మరల వాడబడే వాక్యాలు. వీటిలో భాషా సౌందర్యం, అనుభవ సారం, నీతి సూచన, హాస్యం కలగలిపి ఉంటాయి. సామెతలు ఆ భాష మాట్లాడే ప్రజల సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. *"సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు"* అంటారు. సామెతలకు ఏ ఒక్కరినీ రచయితగా చెప్పలేము. ప్రజలు తమ అనుభవాల్లోనుంచే సామెతలను పుట్టిస్తారు. ఆంగ్లంలో సామెతను byword లేదా nay word అని కూడా అంటారు. సామెతలలో ఉన్న భేదాలను బట్టి వాటిని "సూక్తులు", "జనాంతికాలు", "లోకోక్తులు" అని కూడా అంటుంటారు.

సామెతలు ప్రసంగానికి దీపాల్లాంటివి. అవి సంభాషణకు కాంతినిస్తాయి. సామెతలో ధ్వని ఉంటుంది. ప్రసంగోచితంగా ఒక సామెతను ప్రయోగిస్తే పాలల్లో పంచదార కలిపినట్లుంటుంది. సామెతలు సూత్రప్రాయంగా చిన్న వాక్యాలుగా ఉంటాయి. ఇవి ఒక జాతి నాగరికతను చెప్పకనే చెబుతుంటాయి. ఇవి పూర్వుల అనుభవ సారాన్ని తెలియజేసే అమృత గుళికలు

సంస్కృతములో "లోకోక్తులు" "న్యాయములు" అనేవాటినే తెలుగులో "సామెతలు" అంటారు. లోకోక్తి అంటే విశేష లోకానుభవము గల పెద్దల మాట. ఇవి తక్కువ పదాలలో విశేషార్థము కలిగి ఉంటాయి. ఇవి సాధారణంగా సరళమైన భాషలో ఉంటాయి. ఎక్కువ మందికి తెలిసి ఉంటాయి. పదాల కూర్పులో పొందిక గాని లయ గాని ఉంటాయి.

మన తెలుగువాళ్ళు కొన్ని సామెతలకు అర్థాలు మార్చేసారు, వాటి అసలు అర్థాలు తెలుసుకుందాం

కృషితో నాస్తి దుర్భిక్షం

ఇది సంస్కృత వాక్యం.సంస్కృతంలో కృషి అంటే వ్యవసాయం. దుర్భిక్షం అంటే కరువు . కృషి ఉంటే దుర్భక్షం ఏర్పడదు అని అర్థం.

ఇది చాణక్యుడి అర్థశాస్త్రంలోని వాక్యం. కానీ తెలుగువాళ్ళు ఈ సామెతకి అర్థం చెప్తూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ ఉండదు అని అంటారు.

కాయాపేక్ష, ఫలాపేక్ష

గంగానదిలో స్నానానికి వెళ్ళినప్పుడు ఏదైనా కాయ గానీ పండుగానీ వదిలేసి వస్తుంటారు చాలామంది. సంస్కృతంలో దాని అర్థం వేరు. కాయ అంటే శరీరం. ఫలం అంటే ఫలితం.. గంగలో మునిగినప్పుడు శరీరం మీద అపేక్షని , లాభం మీద ఆశని వదిలేసి రావాలని అర్థం. కానీ మనవాళ్ళు ఒక కాయ , ఒక పండు అనుకున్నారు.

కుక్కకాటుకు చెప్పుదెబ్బ

ఈ సామెతలో చేపురెబ్బ అని ఉంటుంది.

కానీ చేపురెబ్బని చెప్పుదెబ్బ అని మార్చేశారు. చేపురెబ్బ అనే మొక్క ఒకటి ఉంటుంది. కుక్క కరిచిన ప్రదేశంలో దాని ఆకులు నూరి కట్టుకడితే ప్రమాదం ఉండదు.

పండుగనాడు కూడా పాతమడుగేనా

మడుగు అంటే వస్త్రం. పండుగపూట కూడా పాతబట్టలేనా అని పేదరికాన్ని వ్యక్తపరుస్తూ పుట్టిన సామెత. దీనిని కొందరు లేకిమనుషులు వ్యావహారిక భాషలో ఎంత అసభ్యంగా మాట్లాడుతారో అందరికీ తెలిసిందే..

పత్తిత్తు

దీని అర్థం పత్తివిత్తనం. పత్తిని తీసేసిన తరువాత పత్తి విత్తనానికి చిన్న చిన్న పత్తిపోగులు అంటుకొని ఉంటాయి. అవి తీస్తే రావు. అవి ఉన్నా లేకపోయినా ఒకటే. వాటివల్ల ఉపయోగం

లేదు. కొందరు మనుషులు కూడా ఉండీ లేనట్టు వ్యవహరిస్తూ ఉంటారు. అటువంటి వాళ్ళ గురించి మాట్లాడేటప్పుడు పత్తిత్తు అని అంటారు. కానీ మనవాళ్ళు అల్పజ్ఞానం వలన పత్తిత్తు అంటే పతివ్రత అనే అర్థంలో వాడతారు.

ఉద్యోగం పురుష లక్షణం

దీని అర్థం మగవాళ్ళు ఉద్యోగం చెయ్యాలని ఆడవాళ్లు ఇంట్లో కూర్చోవాలని కాదు. ఉద్యోగం అంటే ప్రయత్నం , ప్రయాస అని అర్థం సంస్కృతంలో. పురుష అంటే మనిషి అని అర్థం. మనిషన్నవాడు ప్రయత్నం చేయాలి.ప్రయాస పడాలి.అని అర్థం

ముక్కోటి దేవతలు

ఈ పదాన్ని తెలుగువాళ్ళు ఎక్కువగా వాడుతూ ఉంటారు. ముక్కోటి అంటే మూడుకోట్లమంది అని అనుకుంటారు చాలామంది. కానీ అది సంస్కృత పదం. సంస్కృతంలో కోటి అంటే వర్గం అని ఉంది. ముక్కోటి అంటే మూడువర్గాల చెందిన దేవతలు అని అర్థం. (మనశాస్త్రాల్లో దేవతలను మూడు రకాల వర్గాల్లో విభజించారు.) ఆ వర్గాలు ద్వాదశాదిత్యులు(12), ఏకాదశ రుద్రులు(11), అష్టవసువులు (8) మరియు అశ్వనీ కుమారులు ఇద్దరు.

ఇదీ మన సామెతల వెనకున్న కథా కమామీషు.

रुख़सत की शाम"

(Evening of Farewell)

Dr. G. Seshu
Lecturer in English

रुख़सत की शाम"

अलविदा ही सही, कुछ लम्हों के लिए आ...
आ... फिर से उन लफ़्ज़ों को सुनाने के लिए आ...
जाना है हम सबको कभी न कभी तो...
फिर भी इस सोच को मिटाने के लिए आ...
माना कि ये वक़्त है सभी का दुश्मन,
इस वक़्त को ख़ुशहाल बनाने के लिए आ...
ग़मगीन हैं हम तुम्हारे इस माहौल से जुदा होने से...
...गर हो सके तो उन लफ़्ज़ों को दोहराने के लिए आ...

Evening of Farewell

Farewell it may be, still come...
if only for a few moments, Come...
To let us hear those words once again.
We all have to part ways, someday or the other...
Still, come to erase that very thought for a while.
Agreed, time is an enemy to all,
Come...
To make this moment joyful despite time.
We are sorrowful, saddened by your departure from this place...
...If possible, come to repeat those words once again.



పుణ్య నదులు - పుష్కరములు – ప్రాశస్త్యము

డా. వి. భవాని

తెలుగు అధ్యాపకురాలు

మన హిందూ దేశము పుణ్యభూమి. ఎందరో మహానుభావులు జన్మించిన వేద భూమి. హిందూ ధర్మము పురాతనమైనది, సనాతనమైనది. "పునరపి జననం పునరపి మరణం" అనే సిద్ధాంతమును భారతీయులు విశ్వసించారు. "ప్రవాహినీ దేశస్య" అనునది ఆర్యోక్తి. మానవ మనుగడకు జలము అత్యంత ఆవశ్యకము. జలము లేని జీవనము ఊహించలేము. మన దేశంలో నదులను కూడా తల్లుల వలె ఆదరించి పూజించాము. సుమతీ శతకకారుడు కూడా "ఎప్పుడు ఎడతెగక పారు ఏరు" వద్ద నివాస స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించాడు.

సముద్రమునకు ఉత్తరమున హిమాలయమునకు దక్షిణమున భారత దేశము కలదు. ఈదేశంలో మహేంద్రము, మలయము, సహ్యము, శక్తిమంతము, ఋక్షము, వింధ్యము, పారియాత్రమను సప్తకుల పర్వతములున్నవి. హిమాలయ పర్వత ప్రాంతం నుండి శతద్రు, చంద్రభాగ, వేద స్మృతి మున్నగు నదులు మనకు వింధ్యపర్వతము నుండి, నర్మద, సురస మున్నగు నదులు ఋక్ష పర్వతం నుండి, తాపీ, పయోష్ణి, నిర్వింధ్య, కావేరి మొదలగు నదులు సహ్యాద్రి నుండి, గోదావరి, భీమనది, కృష్ణవేణి నదులు మలయము నుండి, కృతమాల, తామ్రపర్ణి, మహేంద్రగిరి నుండి త్రిసంధ్య, శుక్తిమతి, కుమారి, ఋషి, కుల్య అనే నదులు పుట్టినవి. మన భారతదేశంలోని ప్రముఖమైన పుణ్య నదులు గంగ, యమున, నర్మద, సరస్వతి, గోదావరి, కృష్ణ, కావేరి, భీమ, బ్రహ్మపుత్ర, తుంగభద్ర, సింధు, ప్రణీత నదులు.

పుష్కరము-ప్రాశస్త్యము

హిందూ దేశము పవిత్రతకు పుట్టినిల్లు. మనదేశంలో ఎన్నో నదులు ప్రవహిస్తున్నాయి. వానిలో 12 నదులకు పుష్కర సమయాలు పూజ్యులచే నిర్ణయింపబడినవి. ఆ పుష్కర సమయంలో పవిత్ర స్నానం ఆచరించి పెద్దలకు కర్మకాండలను, పిండ ప్రదానాలను చేసి ఆయురారోగ్యములను

ఐశ్వర్యములను పొందుతున్నారని మన విశ్వాసము. బృహస్పతి పుష్కరునితో సమాగమమై ఒకరాశి నుండి మరొక రాశికి మారి ఆ రాశిలోనున్న సంవత్సర కాలాన్ని పుష్కరకాలమంటారు. పుష్కర సమయము ఒక్కొక్క నదికి ఒక్కొక్క సంవత్సరం చొప్పున 12 పుణ్య నదులకు 12 సంవత్సరములకు ఒకసారి వస్తుందని మన మహర్షులు చెప్పి ఉన్నారు.

మేషరాశిలో బృహస్పతి పుష్కరునితో కలిసి ప్రవేశించిన సంవత్సరము గంగానదికి, వృషభ రాశిలోనున్న సంవత్సరము నర్మదా నదికి, మిధున రాశిలో ఉన్న సంవత్సరము సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో ఉన్న సంవత్సరము యమునా నదికి, సింహరాశిలోవున్న సంవత్సరము గోదావరి నదికి, కన్యారాశిలో వున్న సంవత్సరం కృష్ణా నదికి, తులారాశిలోవున్నసంవత్సరము కావేరి నదికి, వృశ్చిక రాశిలో వున్న సంవత్సరము భీమా నదికి, ధనురాశిలో వున్న సంవత్సరము బ్రహ్మపుత్రా నదికి, మకర రాశిలో వున్న సంవత్సరము తుంగభద్రా నదికి, కుంభరాశిలోవున్న సంవత్సరము సింధూ నదికి, మీనరాశిలోవున్న సంవత్సరము ప్రణీత నదికి పుష్కర కాలము నిర్ణయించడమైనది.

గంగానది:

గంగా నది ప్రాంతంలో జరుగు పుష్కరాలను కుంభమేళా అంటారు. విష్ణు పాదం నుండి పుట్టిన గంగ నాలుగవైపులకు ప్రవహించింది. సీత, అలకనంద, చక్షువు, చంద్ర అనే పేర్లతో ప్రవహించింది. వామనావతారుడైన విష్ణువు తన విశ్వరూపాన్ని ప్రదర్శించినప్పుడు విష్ణు పాదము ఆకాశమంతటిని ఆక్రమించగా బ్రహ్మ తన కమండలంలోని జలంతో ప్రక్షాళన కావించాడు. ఆ జలము గంగా నదిగా ప్రవహించి విష్ణుపాదోద్భవ గంగ అయిందని పురాణాలు పేర్కొన్నాయి.

గంగానది తీరక్షేత్రములు:

1. వారణాసి: - కాశీ విశ్వేశ్వ రుడు, విశాలాక్షి దేవి.

2. కేదారేశ్వరము: - కేదారేశ్వరుడు, కేదార గౌరీ.

3. ప్రయాగ: - త్రివేణి సంగమం, మాధవేశ్వరి.

4. హరిద్వార్ రిషికేశ్:- మానసాదేవి, నర, నారాయణులు.

5. దేవి ప్రయాగ:- నీలమేఘు,పురుషోత్తములు.

6. బదరి:- బద్రీనాథ్, పరిమళవల్లి.

7. గంగోత్రి:- గంగానది పుట్టిన ప్రదేశము.

8. గోముఖ తీర్థము

నర్మదా నది:

ఈ నర్మదా నది ముల్లోకాల్లోని నదులలో మిక్కిలి సుందరమైనది నర్మదా నదిలో స్నానం చేసి ఒక రాత్రి ఉపవాసం ఉన్న వాని వంశము నూరు తరాలు తరిస్తాయని మనవారి నమ్మకం. ఈ నర్మదా నది పరమేశ్వరుని శరీరము నుండి ఉద్భవించింది. ఈ నది మధ్యప్రదేశ్ లో పుట్టింది. ఈ నది స్నానము సర్పము మొదలగు విషజీవుల కాటు నుండి విముక్తి కలిగిస్తుంది. సర్వపాపాలను హరిస్తుంది.

నర్మదానది తీరక్షేత్రములు

1. ఓంకారము :- ఓంకారేశ్వరుడు

2. అమరకంటకము :- భద్రసేన అమ్మవారు

3. మధుపురా ఘాట్ :- మార్కండేశ్వర స్వామి

4. హరిణి సంగమం :- బుద్దేశ్వరుడు, హరిణి

5. దేవగాం :- జమదగ్నేశ్వరుడు

6. మహిష్మతి :- మాహిష్మతీ దేవి

సరస్వతీ నది:

శ్రీమహావిష్ణువు బడబాగ్నిని నదీ రూపమున సముద్రమును చేర్చమని సరస్వతి దేవిని కోరారు. గంగానది కూడా సరస్వతిని తూర్పుదిక్కున కలియుదునని చెప్పింది. సరస్వతి ఉత్తంక మహర్షి ఆశ్రమమునకు వచ్చి దేవతలందరూ చూసేటట్లుగా దేవతా రూపమును విడిచి నదీ రూపం పొందినదని పద్మ పురాణంలో పేర్కొనబడింది.

సరస్వతీ నది తీరక్షేత్రములు:

1. బర్యాస్ :- శ్రీమహావిష్ణువు శివుడు

2. ముక్త త్రివేణి :- వేణీమాధవస్వామి

3. పెహేవా :- పృథ్వీశ్వర స్వామి

4. సిద్ధాపూర్ :- గోవింద మాధవ స్వామి

5. దేహో స్వర్గ :- శ్రీకృష్ణ, రుక్మిణి, బలరామ దేవతలు

6. ప్రత్యక్ష సరస్వతి :- బదరికి ఐదు కిలోమీటర్ల దూరంలో అలకనందలో కలుస్తుంది.

యమునా నది:

కళింద పర్వతంలో యమునోత్రి వద్ద పుట్టి కాళింది అయింది. సూర్యుని కుమార్తె, యముని సోదరి. ఈ నది జలము నల్లగా ఉంటాయి. శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైనది. ఉత్తర ప్రదేశ్ లో ఈ నది గంగ, సరస్వతీ నదులలో కలుస్తుంది. ఢిల్లీ నగరం ప్రక్కనే ఇది ప్రవహిస్తూ ఉంటుంది. శ్రీకృష్ణుని బాల్య క్రీడలకు ఇది ప్రత్యక్ష సాక్షి, సత్య వాక్కులకు సత్ఫలితాలకు ప్రతీకయే ఈ యమునా నది.

యమునా నదీ తీర క్షేత్రములు:

1. మృగవతి :- యమునా తీరము, మధుర గోవర్ధనస్వామి, సత్యభామ, శ్రీ బాలకృష్ణ

2. కాల్పి:- వ్యాస మహర్షి స్తంభము, వ్యాసుని గుట్ట, నరసింహస్వామి గుట్.

3. మనకతా :- పరశురామ, జమదగ్ని, రేణుకా మాత

4. యమునోత్రి :- యమునా దేవి

5. కాళీయ మర్దనము :- గోపికావస్త్రాపహరణ ప్రదేశము సరస్సు

6. మధుర :- శ్రీకృష్ణుడు, రుక్మిణి దేవి

7. ఢిల్లీ :- భారత రాజధాని నగరము

గోదావరి నది:

బ్రాహ్మణ పుత్రిక దక్షిణ గంగగా ప్రసిద్ధికెక్కినది. కౌశిక, వశిష్ట, గోష్పది అని పేర్లతో పిలవబడుతున్నది. మహారాష్ట్రలోని త్రయంబకం వద్ద పుట్టి నాసిక్ వద్ద పూర్ణత్వం పొందినది. సప్త గోదావరిగా ప్రసిద్ధికెక్కింది. ఆంధ్రదేశంలో ఈ నది పేరిట రెండు జిల్లాలు కలవు. తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో కలియుచున్నది.

గోదావరి తీర క్షేత్రములు:

1. కాలేశ్వరం :- కాళేశ్వరుడు, అన్నపూర్ణాదేవి

2. బాసర :- మహా సరస్వతి దేవి

3. భద్రాచలం :- శ్రీరాముడు సీతా లక్ష్మణ సమేతుడు

4. నాందేడ్ :- గోదావరి నాభి స్థానము

5. త్రయంబకేశ్వర్ :- త్రయంబకేశ్వర స్వామి

ఇవి కాక ఆంధ్రదేశంలో గోదావరి తీరమున అనేకమైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రములున్నాయి.

కృష్ణానది:

కృష్ణానది దక్షిణ భారతదేశంలోని ముఖ్య నదుల్లో ఒకటి. మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతశ్రేణిలోని మహాబలేశ్వరం వద్ద ఇది పుట్టింది. ఆంధ్రదేశమున శ్రీశైల పర్వత ప్రాంతమున పాతాళ గంగగా

పిలవబడుచున్నది. విజయవాడ వద్ద విశాల ప్రాంతం ఆక్రమించి దుర్గమ్మ పాదాల వద్ద ప్రవహిస్తున్నది. ఆంధ్రదేశంలో ఈ నది పేరిట ఒక జిల్లా కలదు. కృష్ణా జిల్లా హంసలదీవి వద్ద ఈ నది సముద్రాన్ని కలుస్తుంది.

కృష్ణా నది తీర క్షేత్రములు:

1. శ్రీశైలము :- భ్రమరాంబ,మల్లికార్జున స్వామి వారు

2. అమరావతి :- అమరేశ్వరుడు, బాల చాముండికాదేవి

3. ఆలంపురం :- జోగులాంబిక

4. వేదాద్రి :- యోగానంద లక్ష్మి నరసింహ స్వామి

5. వాడపల్లి :- నరసింహ స్వామి

6. చిలుమూరు :- శివాలయము, రామలింగేశ్వరుడు సీతాదేవితో చేయబడిన సైకత లింగము.

7. శ్రీకాకుళము :- ఆంధ్రమహావిష్ణువు, రాజ్యలక్ష్మి దేవి

8. విజయవాడ :- కనకదుర్గాదేవి, మల్లికార్జున స్వామి

9. హంసలదీవి :- వేణుగోపాల స్వామి, సాగర సంగమ స్థలం

10. మంగళగిరి :- రాజ్యలక్ష్మి, నరసింహస్వామి

11. మహాబలేశ్వర్ :- కృష్ణానది పుట్టిన ప్రదేశము

కావేరీ నది:

కవేరమను పర్వతం నుండి పుట్టినది. శివానుగ్రహంతో కన్నతండ్రి కి ముక్తిని ప్రసాదించిన తనయ. పవిత్రతలో గంగానదికి దీటైనది కవి గాయకవైతాళికులకు కన్నతల్లి. తమిళనాడులో బంగాళాఖాతంలో చేరినది. సముద్రునకు ఇష్టమైన దేవేరి.

కావేరి నది తీర క్షేత్రములు:

1. శ్రీరంగము :- రంగనాథస్వామి, రంగనాయకి

2. కుంభకోణము :- కుంభేశ్వర స్వామి, మంగళాంబిక.

3. యము తీర్థము :- ఐరావతేశ్వరుడు.

4. తిరువల్లార్ :- శనీశ్వర క్షేత్రం

5. తలక్కాడ్ :- వైద్యేశ్వర, ఆర్కేశ్వర, వాసుకేశ్వర, పాతాళేశ్వర, సాయి కటేశ్వర, మరాళేశ్వర, మల్లికార్జున లింగములు.

భీమా నది:

మహాభారతము, మత్స్య పురాణము, బ్రహ్మ పురాణము, వామన పురాణములలో ఈ నది గురించి చెప్పబడింది. ఈ నదిని భీమరథి అని కూడాఅంటారు. కుంభకర్ణుని భార్య కర్కటి కుమారుడైన భీముడనే రాక్షసుని చంపిన పరమేశ్వరుడు భీమశంకర్ జ్యోతిర్లింగముగా వెలసెను. ఆ లింగము క్రిందనుండి పూరిన నీరు భీమానది గా మారినది.

భీమా నది తీరక్షేత్రములు:

1. భీమశంకర్ :- భీమ శంకర స్వామి

2. తిరునల్వేలి :- శ్రీమహావిష్ణువు

3. తిరుచ్చేర్రై :- సోమనాథుడు

4. పండరీపూర్ :- పాండురంగ స్వామి(విఠల్), రుక్మిణి

బ్రహ్మపుత్రా నది:

టిబెట్ ఆధీనంలోని మానస సరోవరం వద్ద హరివర్షం వద్ద ఈ నది పుట్టింది. పరశురాముడు తండ్రి ఆజ్ఞ మేరకు తల్లిని సంహరించగా ఈ నది స్నానంతోనే పాప ప్రక్షాళన జరిగిందని చెబుతారు.

బ్రహ్మపుత్రా నది తీర క్షేత్రములు:

1. నీలాచలం :- కామాఖ్యాదేవి

2. తేజ్పూర్ :- భైరవి ఆలయం

తుంగభద్రా నది:

కర్ణాటకలోని సహ్యాద్రి పర్వత శ్రేణిలో పుట్టి షిమోగా వద్ద గల కుడాలి గ్రామం వద్ద పెద్ద నదిగా మారుతున్నది. తుంగ భద్ర అనే రెండు నదుల సంగమం తుంగభద్ర. తుంగ అనగా విష్ణుమూర్తి అంశగా, భద్ర అనగా శివుని అంశగా చెప్తారు.

తుంగభద్రా నది తీర క్షేత్రములు:

1. మంత్రాలయం :- రాఘవేంద్ర స్వామి

2. కుడాలి :- సంగమేశ్వర స్వామి

3. హరిహరి :- హరి హర స్వామి

4. శృంగేరి :- సువర్ణ శారదా దేవి

5. హంపి :- విరూపాక్ష స్వామి, హజారా రామాలయం

సింధూ నది:

సింధూ నది పురాతనమైనది. వేద కాలము నుండి ప్రసిద్ధమైనది. మానసరోవరం వద్ద ఉద్భవించింది. కాశ్మీర్ నుండి ప్రవహించి కరాచీ వద్ద అరేబియాలో కలుస్తుంది. పంజాబ్ లోని జీలం చీనాబ్, రావి, బియాజ్, సట్లెజ్ నదులు ఈ నదిలో కలుస్తాయి. ప్రస్తుతం ఈ నది పాకిస్తాన్ దేశంలో ఉంది.

ప్రణీత నది:

ఈ నదినే ప్రాణహిత అని అంటారు. ఈ నది కూడా సహ్యాద్రి పర్వతశ్రేణిలోనే పుట్టినది. వార్ధా, పైన్ నదులను కలుపుకొని కాళేశ్వరం వద్ద గోదావరిలో కలుస్తున్నది. ఈ నదీస్నానం యోగభోగములుకలిగిస్తుందని ప్రసిద్ధి. నిత్య స్నానంచే కోరిన కోరికలు సిద్ధించుననన్న నమ్మకం గల నదీమతల్లి ఈ నదీ తీరమున కాళేశ్వర క్షేత్రం కలదు.

ఈ విధముగా 12 పుణ్యనదులకు 12 సంవత్సరములు పుష్కరోత్సవములు జరుగుతాయి. ప్రతినదికీ సంవత్సరకాలం పుష్కరపర్వం వుంటుంది. బృహస్పతి పయనించు రాశి వారీగా పుష్కరాలు ఏర్పడ్డాయి. ఈ పుష్కరాల సమయంలో ఆచరించే స్నాన, దాన, జప, తపములకు ఎంతోప్రాధన్యత వున్నది. పుష్కర సమయంలోచేసే ఈ కర్మలన్నింటికీ విశేషఫలితాలుంటాయి. ఇవి సర్వోత్తమం మరియూ సర్వపాపహరంగా భావిస్తాం. ఇది మన సనాతన మన విశ్వాసం.

The Missing Guru

Dr. N. Santhi Sri Devi
Lecturer in English

Brahma, Vishnu, Maheswara,
Reverence!
Source of Enlightenment
Presence!
Service translated
Wisdom!
Face–to–Face confronting
Learning!

Zoom, Meet, Teams
Interaction!
Answering queries in a second
Smartness!
Bytes and Pixels
Knowledge!
Data and Device
Information!
What's lost and what has begun
I wonder!

A Sonnet
On
The Bond of Father and Child

Sri N. Kutumba Rao
Asst. Professor of English

Upon the dawn of youth, a handheld tight,
A father's strength, both tender and austere,
Guides faltering steps toward morning light,
With whispered words the child longs to hear.

He teaches not with iron, but with grace,
A silent shield when storms begin to rise;
In every wrinkle etched upon his face,
A map of sacrifice beneath the skies.

The child, in turn, reflects that ancient flame,
In laughter, questions, stubborn will and dreams,
Each echo bearing love that none can name,
Yet flows like rivers fed by hidden streams.

So, time may steal their days and bid them part,
But not the thread that ties heart unto heart.

కేస్ స్టడీ రిపోర్ట్

(వ్యక్తి అధ్యయన పద్ధతిలో విద్యార్థి సమస్యల విశ్లేషణ – నమూనా నివేదిక)

డా. డి. ధాత్రి కుమారి

తెలుగు అధ్యాపకురాలు

సంగ్రహ పరిచయం:

ఈ నివేదిక డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చిన్నారి అనే ఒక విద్యార్థిని యొక్క వ్యక్తిగత, విద్యా, మానసిక, సామాజిక సమస్యలను వ్యక్తి అధ్యయన పద్ధతిలో విశ్లేషిస్తుంది. చదువు పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ ఆమె ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడులు, మానసిక సంక్షోభాలు, కుటుంబ బాధ్యతలు, సమాజపరమైన పరిమితులు విద్యలో వెనుకబాటుకు దారితీశాయి. ఈ అధ్యయనంలో భాగంగా కౌన్సిలింగ్, శిక్షణా కార్యక్రమాలు, మానసిక మద్దతు వంటి చర్యల ద్వారా చిన్నారిలో సకారాత్మక(Positive) మార్పులు ఎలా వచ్చాయో తెలియజేస్తూ, ఈ పద్ధతి మానసిక తదితర సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులలో గుణాత్మక, పరిణామాత్మక మార్పులు తీసుకురావడంలో ఎంత ఉపయోగకరమో స్పష్టం చేస్తుంది. ఈ విశ్లేషణాత్మక వ్యాసం నేటి విద్యార్థుల సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తూ వాటిని బోధనా విధానాల్లో ఎలా చేర్చాలో సూచించగలదు.

ముఖ్య పదాలు: వ్యక్తి అధ్యయన పద్ధతి, బి.ఏ., తెలుగు మేజర్, విద్యార్థిని సమస్యలు, మానసిక ఆరోగ్యం, ఆర్థిక సంక్షోభం, గుంటూరు జిల్లా, మహిళా విద్య, డిగ్రీ విద్యార్థులు, సమగ్ర పరిశీలన

1. పరిచయం:

వ్యక్తి అధ్యయన పద్ధతి అనేది విద్యా రంగంలో ఉపయోగించదగిన ఒక సమగ్ర పరిశోధనా విధానం. ఇది ఒక వ్యక్తి జీవితంలోని వివిధ కోణాలను — మానసిక, సామాజిక, ఆర్థిక, విద్యా సంబంధిత అంశాలను — లోతుగా విశ్లేషించి, సమస్యలను గుర్తించి, అనుకూల పరిష్కార మార్గాలను సూచించగలదు. ఈ పద్ధతి వ్యక్తిని ఒక సంయుక్త వ్యవస్థగా పరిగణించి, అతని అభివృద్ధికి అడ్డుగానున్న మూలకారణాలను గుర్తించడంలో ఉపయోగపడుతుంది.

ఈ అధ్యయనంలో గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)కి చెందిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థిని జీవితం, పరిస్థితులు, విద్యపై ప్రభావితం చేస్తున్న సమస్యలు మరియు మార్పుల పై లోతైన పరిశీలన జరిగింది.

2. విద్యార్థి ప్రాథమిక వివరాలు

చిన్నారి నరసరావుపేట మండలానికి చెందిన 20 సంవత్సరాల విద్యార్థిని. తండ్రి చిన్నప్పుడు మృతిచెందడంతో కుటుంబ పోషణ బాధ్యత తల్లిపైనే పడింది. తల్లి రోజువారీ కూలి పనుల ద్వారా ఆదాయం సంపాదించుతోంది. ఇద్దరు చిన్న సోదరులు ఉన్నందున చిన్నారిపై కూడా కుటుంబ బాధ్యతలు ఉన్నాయి. చదువుపై ఆసక్తి ఉన్నప్పటికీ, ఆమె జీవిత పరిస్థితులు, మానసిక ఒత్తిడులు ఆమె విద్యా ప్రగతిని ఆపేస్తున్నాయి.

3. సమస్యల విస్తృత విశ్లేషణ

(i) వ్యక్తిగత సమస్యలు:

చిన్నారిపై చిన్న వయస్సులోనే కుటుంబ బాధ్యతలు పడడంతో ఆమె వ్యక్తిగత అభివృద్ధికి అవకాశం తగ్గింది. నిద్ర, పోషణ, విశ్రాంతి వంటి మౌలిక అవసరాలు నెరవేరకపోవడం వల్ల శారీరకంగా, మానసికంగా అలసిపోయే స్థితి ఏర్పడింది.

(ii) విద్యా సంబంధిత సమస్యలు:

తరగతులకు హాజరుకావడం కష్టంగా మారింది. బోధించబడే విషయాలను పూర్తిగా అర్థం చేసుకోలేకపోతోంది. అభిరుచి ఉన్నప్పటికీ, వచన రచన, భాష శాస్త్ర అంశాలు వంటి భాగాల్లో ఆసక్తి తగ్గింది.

(iii) మానసిక సమస్యలు:

ఆత్మవిశ్వాస లోపం, తాను తక్కువదాననినే భావన, ఇతరులతో మాట్లాడడంలో సంకోచం వంటి లక్షణాలు మానసిక వెనుకబాటుతనానికి దారితీశాయి.

(iv) సామాజిక సమస్యలు:

తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకపోవడం, పరిసరాల సహకారం లోపించడం, ఇంటి పరిసరాలలో మహిళా విద్య పట్ల నిర్లక్ష్యం ఆమె ఎదుగుదలపై ప్రభావం చూపుతున్నాయి.

4. పరిశీలన పద్ధతులు

ప్రత్యక్ష పరిశీలన, ఇంటర్వ్యూలు, విద్యా ప్రగతి పత్రాలు, ప్రవర్తన నోట్స్, స్వీయ విలేఖనాల ఆధారంగా పరిశీలన సాగింది. తరగతిగదిలో పాఠం వినేటప్పుడు చూపే స్పందన మరియు అంతరంగిక విషయాలలో ఆమె ప్రవర్తనను గమనించి మానసిక సంకేతాలను గుర్తించాను.

5. సూచనలు మరియు మద్దతు చర్యలు

వ్యక్తిగత కౌన్సిలింగ్, అభిరుచి అభివృద్ధికి అవకాశాలు, మోటివేషన్ క్లాసులు, తల్లితో అవగాహన సమావేశాలు, మినీ టెస్ట్‌లు మరియు ప్రాక్టికల్ సెషన్ల ద్వారా చిన్నారిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేసి విద్యార్థి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం జరిగింది.

6. ఫలితాల విశ్లేషణ

- హాజరు రేటు 45% నుండి 85% కు పెరిగింది.
- పరీక్షల్లో 30% మార్కుల మెరుగుదల.
- వచన రచనపై, భాషాంశాలపై ఆసక్తి పెరిగింది.
- వేదికపై ధైర్యంగా మాట్లాడడం ప్రారంభించింది.
- ఉపాధ్యాయులు, స్నేహితులతో సంబంధాలు మెరుగుపడ్డాయి.

7. ముగింపు

వ్యక్తిగత, మానసిక, ఆర్థిక మరియు సామాజిక సమస్యలను గుర్తించి సమగ్ర చర్యలు తీసుకున్నప్పుడు విద్యార్థులు ఆశాజనకమైన మార్పు చూపగలరు. ఈ అధ్యయనం విద్యా విధాన రూపకల్పనలో మార్గదర్శిగా నిలుస్తుంది.

Dear Teacher……

Dr. Ganta Srinivasulu,

Lecturer in English

Dear Teacher……

In the hearts of disciples, you live,
You see their dreams bloom, their spirits strive.
With pure heart, you pave their way,
And turn the night into the day.

You instil the thirst for truth and the best,
And churn minds to seek their best.
Your voice spells magic in silent minds,
Your care be a balm for struggling minds.

You build the world from seeds you've sown.
Through the lessons you teach and patience shown,
No greater gift than the knowledge you share,
No deeper bond than your love with care.

You shape the soul, you guide the voice,
You teach the world to dream, to choose.
Beyond the books, beyond the board,
You leave a mark, a living word.

O noble heart, O guiding flame,

The world may change, you stay the same.

Thy work will never cease,

You are the architect of future and peace.

Dear Teacher…..

Thy name and fame be celebrated,

Thy efforts and toil be cherished,

Thy ideals and ethics be glorified,

May God see your wishes be fulfilled.

మన ముచ్చట్లు - నా ఆంజనేయుడు

డా. పి. విజయలక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు

మనముచ్చట్లలో ఈరోజు మా ఊర్లో ఉన్నటువంటి దేవాలయాలు వాటితో నాకు ఉన్నటువంటి అనుబంధాలు, ఆనందాలు గురించి మీతో పంచుకుంటాను. మా పోలేరమ్మ గ్రామ దేవత, ఆ దేవాలయానికి ఉన్నటువంటి ప్రత్యేకతలు ఏంటో చెప్పాను. ఈరోజు మా ఊర్లో ఉన్నటువంటి మిగిలిన దేవాలయాలు గురించి చెబుతాను. మాది చాలా చిన్న ఊరు కొన్ని దేవాలయాలు మాత్రమే ఉన్నాయి, ముఖ్యంగా రామాలయం. ఆ ఆలయ ప్రాంతాన్ని రామాలయం సెంటర్ అంటారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం. తర్వాత ఆంజనేయస్వామి దేవాలయం. మొత్తం ఇవే ఉండేది.

చిన్నపుడు దైవ భక్తి ఎక్కువగానే ఉండేది. అది నిజంగా దేవుడిమీద భక్తో, లేక ప్రసాదాల మీది భక్తో చెప్పడం చాలా కష్టం. నాకు బాగా అనుబంధం ఉన్నటువంటి దేవాలయం ఆంజనేయస్వామి దేవాలయం. ఇక్కడ ప్రత్యేకంగా ప్రసాదాలేమి ఉండవండోయ్. మా ఊరికి మూడు చెరువులు ఉన్నాయని చెప్పాను మొదట్లో ఆ మూడు చెరువుల్లో ఊరి దాహార్తిని తీర్చేటువంటి మంచినీటి చెరువు చాలా పెద్దది. ఆ మంచినీటి చెరువు గట్టుమీద పెద్ద రావి చెట్టు, జడలు విరపోసుకున్నటువంటి మట్టి లా ఉండేది ఆ రావి చెట్టు. మీరు ఎప్పుడైనా చూసారా అలాంటి చాలా పెద్ద రావి చెట్టుని. ఆ చెట్టు మీద బోలెడన్ని పక్షులు, ఆ చెట్టు కింద జంతువులు మనుషులు జీవిస్తూ ఉండేవారు. వలస వచ్చినటువంటి కూలీ వాళ్ళు టెంట్లు వేసుకొని ఒక ఐదు ఆరు కుటుంబాలు ఆ రావిచెట్టు కింద నివాసం ఉండేవి. ఆ పనులు అయిపోయేంతవరకు ఆ రావిచెట్టు నీడే వాళ్లకు ఆవాసం.

ఆ రావి చెట్టు కింద ఒక చిన్న ఆంజనేయస్వామి గుడి ఉంటుంది. నాలుగు వైపులా నాలుగు గోడ కట్టి ఉంటుంది పైన బండలు పరిచి ఉంటుంది స్లాబ్ లేకుండా లోపల ఆంజనేయస్వామి

విగ్రహం ఉంటుంది. దానికి ఒక తలుపు ఉంటుంది. ఇప్పటికి ఆగుడిరూపురేఖలు పెద్దగా ఏమి మారలేదనే చెప్పవచ్చు. చుట్టూ మెరకతో పైన స్లాబ్ వేసారు అంతే. రోజు బడికి వెళ్ళేటపుడు చెరువుకట్ట మీదినుంచే వెళ్ళేవాళ్ళం అలా వెళ్తూ ఆంజనేయుడిని ఒకసారి పలకరించి వెళ్ళేవాళ్ళం. వీలైతే స్వామికి ప్రతి ఆదివారం, వీలు కాకపోతే ప్రతి 15 రోజులకు ఒకసారి ఒక ఏడు ఎనిమిది మంది ఆడపిల్లలు, మగపిల్లలు కలిపి ఇంట్లో అడిగి కాసిన్ని బియ్యం, పాలు, ఇంట్లో బెల్లం ఉంటె కొంచం బెల్లం లేకపోతే 5 పైసలో10 పైసలో తీసికొని వచ్చి రావి చెట్టు క్రింద చేరేవాళ్ళం. ఎలాగో తిప్పలు పడి కట్టెలు పొయ్యి ఏర్పాటు చేసుకొని మాడ్చి పొంగాలి చేసేవాళ్ళం. ఏది ఎంతవెయ్యాలో, ఏది ముందు వెయ్యాలోకుడా తెలియని వయసు. కాని దేవుడికి పొంగలి చెయ్యాలి అనే ఆలోచన తప్ప ఇంకేమి తెలియని వయసు. ఒక్కొక్కసారి అయితే మొత్తం మాడిపోయేది. అదే దేవుడికి పెట్టి మేము తినేవాళ్ళం. దేవుడి ప్రసాదం పడవేయ్యకూడదు, అనుకుంటూ తినేవాళ్ళం. ఇలా ఒకటిరెండు సార్లు జరిగాక కట్టమీద ఉండే రత్తమ్మ అత్త మా బాధ చూడలేక నేను చేసిపెడతాను అని చేసిపెట్టేది. అత్త చెయ్యడం మొదలుపెట్టాక మేమంతా చాలా సంతోషంగా దేవుడి పూజా ఏర్పాట్లు చేసుకునేవాళ్ళం.

ముందుగా కొందరం వరసలో నిలబడి చిన్న చిన్న గిన్నెలతో చెరువులోని నీళ్ళు ఒకరికి ఒకరం అందించుకుంటూ ఆ చిన్న దేవాలయాన్ని, అందులో ఉండే హనుమతుని విగ్రహాన్ని శుభ్రంగా కడిగే వాళ్ళం తరువాత పసుపు రాసి బొట్లు పెట్టేవాళ్ళం. మొదట్లో ఇలా చేసినాకొంత కాలం తరువాత హనుమకు సింధూరం ఇష్టమని తెలుసుకొని సింధూరం రాయడం మొదలుపెట్టాము. గుడి చుట్టూ నీళ్ళు చల్లి మాకొచ్చిన అస్తవ్యస్త ముగ్గులన్ని వేసి మొత్తానికి గుడి చుట్టూ తెల్లగా చేసేవాళ్ళం. ఈ పనులు కొందరు చేస్తుంటే ఒకరిద్దరు వెళ్లి ఎవరింట్లో ఏపూలు కనిపిస్తే ఆపూలు తెచ్చి విగ్రం చుట్టు మాకు నచ్చిన రీతిలో పరిచేవాళ్ళం. ఎందుకంటే మాకు ఎవరికీ మాల కట్టడం వచ్చేది కాదు. అందుకే పరిచే వాళ్ళం. రంగు రంగుల పూలపాన్పు హనుమకొరకు ఏర్పాటు చేసినట్లు ఉండేది. ఇంతలో అత్త పొంగలి తెచ్చి ఇచ్చేది. అందరం వేసుకున్న డబ్బులతో ఒక కొబ్బరికాయ తెచ్చేవాళ్ళం. శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం వంటివి చదివి (తెలు మాస్టారిని పీడించి కొన్ని నేర్చుకున్నాములే) కొబ్బరికాయ కొట్టి పూజ ముగించేవాళ్ళం.

ఇక పాయసం తినడానికి భలే ఏర్పాట్లు చేసుకొనేవాళ్ళం. రావిచెట్టు నుండి రాలిన పచ్చి ఆకులను చెరువులో కడిగి నాలుగు ఆకులు రౌండుగా వేసి మధ్యలో ఒక ఆకువేసికొని వరసలో కూర్చొని అందరం అదేదో పెళ్ళిలో బంతిభోజనాలు చేసినట్లు చేసేవాళ్ళం. ఈ కార్యక్రమం నేను 9 వ తరగతికి వచ్చేవరకు జరిగింది.

హనుమతో నాకు మంచి స్నేహం ఉండేది. ఎప్పుడు ఎదో ఒకటి చెబుతూనే ఉండేదాన్ని. ఇంటి చుట్టుపట్ల నేను చాల సేపు కనిపించకపోతే నాన్న ఈ గుడిదగ్గరకు వచ్చేవాడు అక్కడే ఉంటానని గట్టినమ్మకం అందరకు. ఏదిజరిగినా అది సంతోషమైనా, బాధైనా, మా అమ్మ కొట్టినా, స్నేహితులతో గొడవపడినా అన్ని హనుమతో మాట్లాడేదాన్ని. ఇప్పటికి ఆలక్షణం పోలేదనుకోండి. నా ఆంజనేయస్వామి అని అందుకే పేరుపెట్టాను.

నాతో ఎవరైనా గొడవపడితే వాళ్ళను దేవుడితో మాట్లాడనిచ్చేదాన్ని కాదు. పైగా వాడితో మాట్లాడితే నేను నీతో మాట్లాడను అని బెదిరించేదాన్నట. ఈ విషయాల్లో కొన్ని మా తెలుగు మాష్టారు నారాయణ మాష్టారు మా ఊర్లో జరిగిన మీటింగులో నేను చేసిన కార్యక్రమ నిర్వహణ గురించి మాట్లాడుతూ ఇంత అలవోకగా ఇప్పుడు మాట్లాడటం కాదు చిన్నపుడు ఆంజనేయుడితో మాట్లాడుతూ ఉండేది. తనకు నచ్చని వాళ్ళ మాటలు వినవద్దు అని ఆంజనేయుడికి చెప్పేది అని రోజుకొకరు కంప్లైంట్ చేసేవాళ్ళు. ఆంజనేయుడు నీకే సొంతమా ఏంటి అనడిగితే అవును నామాటే వింటాడు అంటూ భరించలేని అల్లరిచేసేది. అంటూ ఆనాటి కొన్ని విషయాలు చెప్పారు. అవునా ఇవన్ని నేను చేసానా అని గుర్తుకు తెచ్చుకొని సంతోషపడ్డాను, సిగ్గుపడిపోయాను కూడా.

శ్రీ ఆంజనేయ అని రాయకుండా ఏమి రాసేదాన్ని కాదు. నా నోట్స్ లు, టెక్స్ట లు అన్నింటి మీద మొదటి పేజిలో ఆ మాటే ఉండేది. పరీక్ష పేపరు మీదకుడా రాసేదాన్ని. 10 వ తరగతి పరీక్షలు రాసేటపుడు పరీక్షకు వెళ్ళేదాకా ప్రతి 5 నిమిషాలకు పేపరుమీద శ్రీ ఆంజనేయ అని రాయకు అంటూ టీచర్స్ అందరు గుర్తు చేస్తూనే ఉండేవాళ్ళు.

ఇక్కడ ఒక విషయం గుర్తు వస్తుంది..... మేము 10 వ తరగతి పరిక్షల కొరకు అనంతవరప్పాడు నుండి గుంటూరుకి వచ్చి రాయాలి. ప్రొద్దుటే 7 గంలకు బయలుదేరి

వచ్చేవాళ్ళం. స్కూల్ కి దగ్గరలో అగస్త్యేశ్వర స్వామీ దేవాలయములో కూర్చో పెట్టేవాళ్ళు. 9.30 కి పరీక్ష. ఈ లోపు అక్కడ కూర్చొని చదువుకొనే వాళ్ళం. ప్రతిరోజు మాకు పరీక్షకు వెళ్లబోయేముందు 2 అరటిపళ్ళు మజ్జిగ ఇచ్చి పరీక్షకు పంపేవాళ్ళు. P.S పరీక్షరోజు నాకిచ్చిన అరటిపళ్ళు ఒక కోతివచ్చి లాక్కుపోయింది. ఆ సమయంలో దాని గోర్లు గీరుకుపోయి రక్తం వస్తుంటే భయంతో ఏడ్చేసాను అప్పుడు మా తెలుగుమాష్టారు మీ ఆంజనేయుడు నీతో మాట్లాడటానికి వస్తే ఏడుస్తావేంటి? అంటూ బోలెడంత ఎగతాళిచేసి నవ్వించారు.

మాన ఆయుర్వేదం గురించి ఇక్కడ ఒకమాట చెప్పాలి. ఆగుడిలో ఉండే ఒకసాధువు రక్తం తుడిచి ఏదో ఆకుల పొడి వేసి నూనే రాసి కట్టుకట్టాడు. కొంచం నూనే సీసాలో పోసి ఇచ్చి నాలుగు పూటలు వాడమన్నాడు. ఆ మందు మాహాత్మ్యము ఏమోగాని రెండురోజుల్లో పుండుకూడా లేకుండా మానిపోయింది. ఇప్పటికి ఆ విషయం గుర్తు వచ్చినపుడల్లా మన వైద్యాన్ని వదిలేసి మనం ఎంత పోగొట్టుకున్నామో అనిపిస్తుంది. నాకు ఆంజనేయుడికి ఉన్న స్నేహం అందరికి చాలా హాస్యాస్పదంగా ఎగతాళిగా అనిపించేది, అయినా నేనేమి పట్టించుకునేదాన్ని కాదు.

10 వ తరగతి ఫలితాలు వచ్చిన తరువాత మళ్ళీ అందరం కలిసి నిష్టగా అంటే కొద్దిగా పెద్దవాళ్ళం అయ్యాము కదా! అందుకే నిష్టగా పుజలుచేసాము. అందరితో కలిసి చేసిన చివరి పూజ అదేనేమో....! తరువాత కాలేజీ చదువులకు ఊరు వదలి వెళ్ళాము, ఎప్పుడో ఒకసారి సెలవలకు మాత్రమే వచ్చేవాళ్ళం. అందరు కలిసే పూజ చేసే అవకాశాలు చాలా తక్కువైనాయి. నేను మాత్రం వీలున్నప్పుడల్లా నా ఆంజనేయుడిని పలకరిస్తూనే ఉండేదాన్ని. ఇప్పటికి నేను, నాకే కష్టం వచ్చినా హనుమకు చెబుతూనే ఉంటాను. ఇప్పటికి నాకు తోడుండి రక్షిస్తూనే ఉన్నాడు.

విజ్ఞాన ఖనులు - శారద లేఖలు

Kum. G.V.S. Pranayini Devi

Lecturer in Computer Science

కవితా ప్రవీణ కనుపర్తి వరలక్ష్మమ్మ గారు రచించిన "శారద లేఖలు" లేఖా సాహిత్యంలోనే ఒక కలికితురాయి. ఈ లేఖా సంకలనం, శారద అనే ఒక సామాజికవేత్త తన ప్రియ స్నేహితురాలైన కల్పలతకు ఉత్తరాలు వ్రాస్తున్నట్టుగా సాగుతుంది.

రచయిత ప్రతి లేఖలో వివిధ సామాజిక అంశాల గురించి తన అభిప్రాయాలను, భిన్న కోణాలను, సూచనలను, మంచి చెడులను ప్రస్తావిస్తుంది.ముఖ్యం గా స్త్రీ కి సంబంధించిన సామజిక అంశాల గురించి చర్చించింది. అలాగే ఈ రచన స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యంలో 1920 ల కాలం నాటి సామాజిక పరిస్థితులను చిత్రిస్తుంది.

ఈ లేఖలలో మహిళల కి సంబంధించిన అంశాల ప్రస్తావన

- బాల్యవివాహం, వితంతు వివాహం అప్పటి సామాజిక కట్టుబాట్లు, కట్టుబాట్ల పేరుతో ఆడవాళ్ళకి జరుగుతున్న అన్యాయం, వీటన్నిటి గురించి కళ్లకు కట్టినట్టుగా వివరించారు.
- స్త్రీ అభ్యుదయానికి సాధికారతకి బాల్యవివాహాలు ప్రతిబంధకాలు అని, లక్ష్మీదేవికి సరస్వతీదేవికి పూజలు చేస్తాం కానీ స్త్రీకి లక్ష్మి ప్రసన్నత, సరస్వతి ప్రసన్నత లేకుండా చేస్తున్నారని రచయిత వాపోతారు.
- శారదా యాక్ట్ (బాల్య వివాహ చట్టం), డైవోర్స్ ఆక్ట్ గురించి బహిరంగ సభలు, విశ్లేషణలు, చర్చలతోపాటు ఇంకా అప్పటి మహిళా అభ్యుదయ నాయకురాళ్లు అయినా ఉన్నవ లక్ష్మీ బాయమ్మ , వేదాంతం కమల దేవి, యామిని పూర్ణ తిలకం గార్ల గురించి కూడా ప్రస్తావన ఉంది.
- మహిళలు నాటకాల్లో నటించడం అనే అంశం పై భిన్న అభిప్రాయాలని, లోటు పాట్లని విశ్లేషించారు.

- అంతర్జాతీయ సమావేశాలకి ఖండాలు దాటి వెళ్లేవారు, ఉద్యోగ సంఘాలలో, ముఖ్య సంఘాలలో సభ్యులుగా చేరడం చర్చించారు.
- మహిళలు శాసనసభకు ఎంపిక అవ్వడం, సంస్కరణ ఉద్యమాల్లో పాల్గొనడం, స్వాతంత్ర సమర పోరాటాల్లో మహిళలు క్రియాశీలక పాత్ర పోషించడం, స్త్రీల హక్కుల గురించిన బహిరంగ చర్చలు జరగడం.... తదితర విషయాలని చదివాక, మునిపటితో పోలిస్తే 20వ శతాబ్దంలో స్త్రీ ఉన్నతి ఎంతోకొంత మెరుగ్గానే ఉందని ఈ లేఖల ద్వారా తెలుస్తుంది.

ఇతర సామజిక అంశాలు గురించిన చర్చ:

- విదేశీ పరిశ్రమల తాకిడి, విదేశీ వస్తువుల పై మనకున్న మోజు వలన మన స్వదేశీ పరిశ్రమకి జరుగుతున్న నష్టాలను ప్రస్తావిస్తుంది.
- దేశీయ పరిశ్రమ అభివృద్ధి చెందితేనే, దేశం అభివృద్ధి అవుతుంది అని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.
- తోలుబొమ్మలాటలు, భాగవతుల నాటకములు, పామరుల ప్రబోధానికి ఏ విధంగా ఉపయోగపడ్డాయో చర్చించింది.
- గుంటూరులో ఉన్నవ లక్ష్మీబాయమ్మ స్థాపించిన శారదా నికేతన్ విశేషాలని, గొప్పతనాన్ని వర్ణించింది.
- దక్షిణ భారత ఆలయాలు వాటి విశేషాలు , అంతే నిర్మాణ శైలి , ప్రాచీన శిల్పకళా నైపుణ్యం, చారిత్రక ఆలయాలపై తురుష్కుల దండయాత్రలు, మొదలుగున విషయాల గురించి కుడా ఈ లేఖలలో ప్రస్తావించారు కనుపర్తి వరలక్ష్మమ్మ.

ఇలా అనేక విషయాల ప్రస్తావన ఉన్న శారద లేఖలు ఒక విజ్ఞానసర్వస్వం అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

జీవిత సత్యాలు – జీవన గమనం

శ్రీ బి. లలిత్ బాబు
రాజనీతిశాస్త్ర అధ్యాపకులు

తెలుగు సాహిత్యంలో ఎంతో ప్రసిద్ధి పొందిన పదపల్లవాలలో ఇవి కొన్ని. వీటిని ఎవరు రాశారో చూద్దాం.

- ''నవ్వివోదురు గాక నాకేటి సిగ్గు నా ఇచ్ఛయేగాక నాకేటి వెఱపు'' - దేవులపల్లి కృష్ణ శాస్త్రి
- ''కప్పివుంచితే కవిత్వం విప్పి చెబితే విమర్శ'' - డా.సి.నారాయణరెడ్డి
- ''ఉదయం కానేకాదు అనుకోవడం నిరాశ ఉదయించి అట్లానే వుండాలనుకోవడం దురాశ''

  - కాళోజి
- ''గత కాలము మేలు వచ్చుకాలముకంటెన్'' - నన్నయ
- ''అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతినాపలేరు'' - సుబ్బారావు పాణిగ్రాహి
- ''రాజే కింకరుడగు కింకరుడే రాజగు'' - బలిజేపల్లి లక్ష్మీకాంతం
- ''వలపెరుంగక బ్రతికి కులికి మురిసేకన్న వలచి విఫలమ్మొంది విలపింపమేలురా''

  - బసవరాజు అప్పారావు
- ''నిఖిలలోకమెట్లు నిర్ణయించినగాని తిరుగులేదు విశ్వనరుడ నేను'' - గుర్రం జాషువా

- “అత్తవారిచ్చిన అంటు మామిడి తోట, నీవు కోరగ వ్రాసి ఇచ్చినాను” - కాళ్ళకూరి నారాయణరావు
- “గాయపడిన కవి గుండెల్లో వ్రాయబడని కావ్యాలెన్నో” - దాశరథి
- “ప్రజకు రక్షలేదు పత్రికలేనిచో” - నార్ల వెంకటేశ్వర రావు
- “బావా, ఎప్పుడు వచ్చితీవు” - తిరుపతి వెంకట కవులు
- “తాంబూలాలిచ్చేశాను, తన్నుకు చావండి” - గురజాడ
- “మాకొద్దీ తెల్ల దొరతనము” - గరిమెళ్ళ సత్యనారాయణ
- “పరమేశా గంగ విడుము పార్వతి చాలున్” - శ్రీనాథుడు
- “ఇందు గలడందు లేడని సందేహము వలదు... ఎందెందు వెదకిచూచిన అందందే గలడు” - పోతన
- “నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా తోడబుట్టిన రుణం తీర్చుకుంటనే చెల్లెమ్మా” - గద్దర్
- “తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు” - శ్రీ శ్రీ
    - “చిరునవ్వుల వరమిస్తావా చితినుంచి లేచొస్తాను మరుజన్మకు మాటిస్తావా ఈ క్షణమే మరణిస్తాను” - వెన్నెలకంటి
- “రావోయి బంగారి మావా నీతోటి రాహస్యమొకటున్నదోయీ” - కొనకళ్ల వెంకటరత్నం
- “వనిత తనంత తా వలచివచ్చిన చుల్కన కాదె యేరికిన్”- అల్లసాని పెద్దన

- "ఏ గతి రచియించిరేని సమకాలము వారలు మెచ్చరేగదా?" - చేమకూరి వేంకటకవి
- "ఎందరో మహానుభావులు అందరికీ వందనములు" - త్యాగయ్య
- "రాజుల్ మత్తులు, వారిసేవ నరకప్రాయంబు......" - ధూర్జటి
- "ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురు......" - బద్దెన
- "భూమినాదియనిన భూమి ఫక్కున నవ్వు దానహీను జూచి ధనము నవ్వు" - వేమన
- "నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ" - కంచర్ల గోపన్న
- "పల్లెటూరి పిల్లగాడా పసులగాసే మొనగాడా" - సుద్దాల హనుమంతు
- "నువ్వు ఎక్కదలచుకున్న రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు" - ఆరుద్ర
- "తల్లి ఒక్కతె మనకు తెలుగోడా సవతిబిడ్డల పోరు మనకేలా" - వేముల శ్రీ కృష్ణ
- "వీరగంధము తెచ్చినారము, వీరుడెవ్వడొ తెల్పుడీ" - త్రిపురనేని రామస్వామి
- "మాదీ స్వతంత్రదేశం మాదీ స్వతంత్ర జాతి" - బాలాంత్రపు రజనీకాంతరావు
- "ఉప్పొంగిపోయింది గోదావరీ తాను తెప్పున్న ఎగిసింది గోదావరీ" - అడవి బాపిరాజు
- "కూర్చుండ మా యింట కురిచీలు లేవు" - కరుణశ్రీ
- "ఊరు మనదిరా ఈ వాడ మనదిరా పల్లె మనదిరా ప్రతి పనికి మనమురా నడుమ దొర ఏందిరో వాని దూకుడేందిరో" - గుడ అంజయ్య
- "తను శవమై - ఒకరికి వశమై తనువు పుండై - ఒకరికి పండై ఎప్పుడూ ఎడారై - ఎందరికో ఒయాసిస్సై" - అలిసెట్టి ప్రభాకర్

- ❖ ‘‘మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే మమ్మల్ని విభజించి పాలిస్తోంది’’ - సావిత్రి
- ❖ ‘‘నేను పుట్టకముందే దేశద్రోహుల జాబితాలో నమోదై వుంది నా పేరు’’ - ఖాదర్ మొహియుద్దీన్
- ❖ ‘‘నా దేశాన్ని గూర్చి పాడలేను నీ ఆదేశాన్ని మన్నించలేను - బాలగంగాధర తిలక్
- ❖ ‘‘ఎక్కువ కులజుడైన హీనకులజుడైన నిక్కమెరిగిన మహానిత్యుడే ఘనుడు’’ - అన్నమయ్య
- ❖ ‘‘ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాససంత్రస్తులై’’ - ఏనుగు లక్ష్మణ కవి
- ❖ ‘‘అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ’’ - పాలగుమ్మి విశ్వనాథం
- ❖ ‘‘క్రిష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ - చలం
- ❖ ‘‘వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి అయినా, గిన్నెలన్నిటిపైనా మా నాన్న పేరే’’ - విమల
- ❖ ‘‘గుండె గొంతుకలోన కొట్లాడుతాది కూకుండనీదురా కూసింతసేపు’’-నండూరి సుబ్బారావు
- ❖ ‘‘మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా కానరాడు మానవత్వం ఉన్నవాడు’’ - అందెశ్రీ
- ❖ ‘‘చెరువులో దూకనా చెరువయ్యిపోదునా ఉరిపోసుకొందునా ఉరితాడు అవుదునా’’ - చెరబండరాజు

- ❖ 'ఎంత చక్కనిదోయి ఈ తెలుగుతోట! ఎంత పరిమళమోయి ఈ తోటపూలు!' - కందుకూరి రామభద్రరావు
- ❖ నాగేటి చాల్లల్ల నా తెలంగాణ నవ్వేటి బతుకుల్ల నా తెలంగాణ - నందిని సిధారెడ్డి
- ❖ ''రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా రక్తబంధం విలువ నీవు ఎరుగవురా''

  - మిట్టపల్లి సురేందర్

- ❖ "తెలుగదేలయన్న దేశంబు

  తెలుగేను తెలుగు వల్లభుండ.........

  దేశభాషలందు తెలుగు లెస్స."

  - శ్రీకృష్ణదేవరాయలు...

మన తెలుగు కవులను మన పిల్లలకు, భావి తరాలకు పరిచయం చేయడం మన తెలుగు వారందరి కర్తవ్యం...

మా పల్లెలు నేర్పిన జీవిత పాఠాలు

- ➢ పొలం గట్లపై నడిపించి, తడబడకుండా నిలదొక్కుకోవటం నేర్పింది.
- ➢ అకాల వర్షాలకు, గాలి దుమారాలకు పంటలు పాడై పోతే, నష్టాలకు నిలదొక్కుకునే స్థైర్యం నేర్పింది.
- ➢ వాగు పక్కన నీటి చెలిమలు తీయించి, శోధించే తత్వం నేర్పింది.

- సీతాఫలాల కోసం చెట్ల చుట్టూ తిరిగించి, అన్వేషణ నేర్పింది.
- తుమ్మ ముల్లు, పల్లేరు గాయాల గుచ్చులతో, జీవితం పూలపాన్పు కాదని నేర్పింది.
- వేరుశనగ కాయ కొట్టించి, సోలెడు పల్లీలు తీయించి, ఐదు పైసల సంపాదన నేర్పింది.
- ఆవులతో, గేదెలతో, కోళ్లతో స్నేహం చేయించి, ప్రాణికోటి పై బాధ్యత పెంచింది, ప్రేమతత్వాన్ని నేర్పింది.
- వేలాడే పిచుక గూళ్ళు, చెట్ల కొమ్మల పంగల మధ్య కొంగ గూళ్ళు చూపించి బొమ్మరిల్లు కట్టించి, చిన్నప్పుడే సివిల్ ఇంజనీరింగ్ నేర్పింది.
- పొలం పనుల్లో చిన్న చిన్న దెబ్బలు తగిలితే, నల్లాలం ఆకు పసరు పోయించి, చిన్న చిన్న ఇంటి వైద్యం చిట్కాలు నేర్పింది.
- చెట్టుమీద మామిడికాయ గురిచూసి కొట్టడం, లక్ష్యాన్ని ఛేదించడం నేర్పింది.
- నిండు బిందెను నెత్తి మీద పెట్టి, నీళ్లు మోయించి, జీవితమంటే బరువు బాధ్యత అని నేర్పింది.
- బావి నుండి బొక్కెనతో నీళ్లు తోడించి, బాలన్స్ గా బరువు లాగటం నేర్పింది.
- ఇంటి ముంగిటకు అతిథి దేవతలు, హరిదాసులు గంగిరెద్దులను రప్పించి, ఉన్న దాంట్లో కొంత పంచుకునే గుణం నేర్పింది.
- ఇసుకలో పిట్ట గూళ్ళు కట్టించి, ఒక ఇంటి వాడివి కావాలి అనే స్పృహను నింపింది.

- పచ్చపచ్చని నిగనిగలాడే మోదుగాకుల విస్తరిలో, అన్నం అంచులు దాటి కింద పడిపోకుండా తినే ఒద్దికను నేర్పింది.
- మోదుగాకులు తెంపించి, ఎండబెట్టించి, కట్టలు కట్టించి, విస్తరాకులు కుట్టించి, అతిథులకు ఎంగిలి కాని పాత్రల్లో భోజనం వడ్డించడం నేర్పింది.
- ఉన్న ఒక్క పిప్పర్మెంట్ ను, అంగీ బట్ట వేసి, కొరికి ముక్కలు చేసి, కాకి ఎంగిలి పేరుతొ దోస్తులతో పంచుకోవటం నేర్పింది.
- ముళ్ళు గుచ్చుకోకుండా, ఒక్కటొక్కటిగా రేగ్గాయలు తెంపే ఓర్పును నేర్పింది.
- ఎండా కాలంలో తుమ్మ చెట్ల బంక సేకరణ, స్వయం సంపాదన ధోరణి నేర్పింది.
- వాయిలి బరిగెలతో, సుతిలి దారంతో విల్లును చేయించి, వస్తు తయారీ మెళకువలు నేర్పింది.
- అత్తా, మామా, అన్నా వదినా, అమ్మమ్మా, నాయినమ్మా, తాతయ్యా వరుసలతో,

ఊరు ఊరంతా ఒక కుటుంబమనే ఆత్మీయత నేర్పింది.

- మా ఊరు నాకు ఎంత ఇష్టం అంటే, మా అమ్మా నాన్న ఎంత ఇష్టమో, అంత ఇష్టం
- ధైర్యంగా బ్రతికే పాఠాలను నేర్పిన మా ఊరుకు పల్లెకు మేము జీవితాంతం రుణపడి ఉంటాం.

POEM : DEATH OF A POET - A POETIC ESTIMATE

SD. Amina Khan

I B. A., CE

Laid now on his smooth bed
For the last time, watching dull

Through heavy lids, the day's color

Skies widow, what can he say.

Worthy of record, the books all open

Pens ready but faces, sad.

Waiting gravely for the tired lips

To move once-what can he say

His tongue wrestles to force one word

Past the thick phlegm

No speech, No phrases

For the day’s news,

Just one word “SORRY”

Sorry for the lies, sorry for the long failure.

In the poet's war that he preferred

The easier rhythms of heart.

To mind’s scansion, as now he dies

Intestate, having nothing to leave

But he leaves a will of few songs, as cold as stones

In the thin hands that once asked for a hot bread

OLD ENGLISH TO MODERN ENGLISH: A LINGUISTIC EVOLUTION

Md. Aamina Khan
I.B.A. Special English

Imagine stepping into a time machine and landing in England around the 9th century. You try to strike up a conversation, but instead of hearing familiar words, you're met with something that sounds more like a mix of Germanic and Norse influences. Welcome to Old English, a language that feels both foreign and strangely familiar.

What is Old English?

Old English, also known as Anglo-Saxon, was spoken from roughly 450 to 1150 AD. It was a Synthetic language, meaning that grammatical relationships were expressed through inflections— changes in word endings—rather than word order. Unlike Modern English, which relies heavily on prepositions and auxiliary verbs, Old English had a rich system of cases, genders, and verb conjugations.

The term synthetic language refers to languages that use Inflectional endings to convey grammatical meaning. In Old English, nouns, adjectives, and verbs changed their forms depending on their role in a sentence. Modern English, by contrast, is an Analytic language, meaning it relies more on word order and auxiliary words rather than inflections.

Key Features of Old English

1. Inflectional System – Old English had four grammatical cases: nominative, accusative, genitive, and dative.

2. Grammatical Gender – Nouns were classified as masculine, feminine, or neuter, regardless of their actual meaning.

3. Word Order – While Modern English follows a subject-verb object (SVO) structure, Old English was more flexible due to its inflections.

4. Vocabulary – Old English was predominantly Germanic, with influences from Latin and Norse.

5. Pronunciation – Sounds like þ (thorn) and ð (eth) represented the "th" sounds in words like "this" and "thought."

6. Spelling Variability – There was no standardized spelling, and words were often written phonetically.

150 Common Old English Words and Their Modern English Translations

For a better overview we can take a look at this list of frequently used Old English words along with their modern equivalents:

OLD - NEW	OLD - NEW	OLD - NEW	OLD - NEW
catt – cat	hund – dog	stede – place	wer – man
cild – child	eorðe – earth	mona – moon	wif – woman
sorg – sorrow	æppel – apple	bæc – back	wyn – joy
blæc – black	ceald – cold	deorc – dark	beorht – bright
eald – old	fæger – beautiful	freond – friend	drincan – drink
fyr – fire	halig – holy	ham – home	fugol – bird
hlaf – loaf	hring – ring	hwæt – what	heorte – heart
isern – iron	lang – long	leornian – learn	hwil – while
lic – body	lytel – little	middangeard – world	mod – mood
mind morgen – morning	niht – night	norð – north	rædan – read
rice – kingdom	sceal – shall	scip – ship	sculan – should
sefa – spirit	mind sigan – sink	snottor – wise	stan – stone
steorfan – die	sunne – sun	swefn – dream	tid – time
treow – tree	tungol – star	under – under	ut – out

wæter – water	weald – forest	weorc – work	wer – man
wic – dwelling	wind – wind	winter – winter	witan – know
wolcen – cloud	woruld – world	wudu – wood	yfel – evil
yrmðu – misery	æfen – evening	æht – possession	æsc – spear
beorn – nobleman	brytta – lord	cwen – queen	draca – dragon
ealdor – chief	feoh – wealth	wynn – joy	beadurinc – warrior
casere – emperor	cyning – king	deofol – devil	ealdor – life (elder)
fæder – father	folde – earth	soil ides – woman	lufu – love
man – crime	neorxnawang – paradise	preost – priest	sawol – soul
sped – quickness	sweostor – sister	woruld – world	anfeald – simple
arleas – dishonorable	ariht – right	properly atelic – horrible	awful baldlice – bravely
boldly byrig – city	byrig – town	ceaster – fortress	dyre – dear
lovely fæger – fair	neah – near	oft – often	rice – powerful
sarig – sad	til – good	wlanc – proud	acennan – give
birth acwellan – kill	amyrran – harm	clipian – call	dreogan – suffer
forhtian – fear	gnornian – grieve	offrian – offer	onginnan – begin
sellan – sell	swincan – struggle	willan – want	witan – know
writan – write	æfter – after	ælmihtig – almighty	ænig – any
bæc – back	beorht – bright	blæc – black	brædan – spread
bryd – bride	cild – child	clæne – clean	cuman – come
cynn – kin	dæd – deed	deorc – dark	drincan – drink

eorðe – earth	fæst – firm	feond – fiend	flod – flood
freond – friend	fugol – bird	full – full	fyr – fire
hond – hand	lyft - sky		

Final Thoughts

The transition from Old English to Modern English is a fascinating journey of linguistic evolution. While Old English may seem distant, its legacy lives on in many words we use today. Understanding its structure and transformation helps us appreciate the rich history behind the language we speak.

These words, spoken by everyday people in the Old English period, formed the foundation of the language we use today. Though they have evolved, they carry echoes of a time when life was simpler yet deeply connected to nature, survival, and community. In each word lies a piece of history—a glimpse into the daily lives, thoughts, and emotions of early English speakers.

The essence of such words endures, reminding us that language is a bridge between the past and the present.

అమ్మ ప్రకృతి

కె. రమ్య

II B.A. (F.E)

నల్ల మబ్బులు క్రమ్ముకొనగా

తెల్లచినుకై కుమ్మరించగా

పుడమి తల్లి పులకరించగా

నేల తల్లి ఈ నెలలు తప్పగా

వచ్చి చేరెను వాన చినుకు

నిండ తడిపెను నీటి చినుకు.

వాగు వంకలు పొంగిపొర్లగా

చెరువు దొరువులు నిండి మునగగా

వెండి పరదా పరిచినట్లుగా

ఎటు చూసినా నిండుతనమే

అన్ని చెట్లకు ప్రాణం వచ్చెను

అమ్మ తనమును అలుముకొనెను

కమ్మనైన ఫలములిచ్చి

జేజేలు కొట్టక జనము మెచ్చి

ప్రకృతి అందాలు

కె. రమ్య
II B.A. (F.E)

అమ్మ అనే దైవము నా కళ్ళ ముందు ఉంటే

ఒక ప్రకృతి అందమైన ప్రకృతి

అందులో అద్భుతమైన ఒక ఆలోచనల ఆకృతి

ఊహకు అందని ఆనందాలు చిగురిస్తున్న ఈ నేలలో

ఊపిరి కూడా ఊయలై విహరిస్తున్న ఈ కాలంలో

మనసుకోరే మరో లోకం చూడాలనిపిస్తున్న ఈ వేళలో

ప్రకృతి కన్నా గొప్పది ఏమీ లేదు ఈ ధరణిలో

అందుకే ఇప్పటికైనా కనులు తెరచి

ఈ ప్రకృతిని కంటికి రెప్పలా కాపాడుకుందాం

ప్రకృతి నాడు నేడు

కె. రమ్య
II B.A. (F.E)

పచ్చటి పైరులు...........పారేటి జలాలు

పక్షుల కిలకిలలు........... పైరుగాలుల సవ్వడులు

ఎత్తైన కొండలు........... లోతైన లోయలు

నిండైన సముద్రాలు...........సొంపైన నదులు

మంచు తుంపెరలు ....జాలువారే జలపాతాలు

కోయిలమ్మ కూతలు...........వసంతకాలపు మధురిమలు

లేడి పరుగులు........... మయూరి నాట్యాలు

తడి పొడి నేలలు........... జరజర పాకే జంతువులు

సుగంధ పరిమళ పుష్పాలు...........మకరందభరిత ఫలాలు

పలకరించేటి వానలు........... పులకరించేటి వనాలు

స్వర్గాన్ని ఆలపించే అందాలు...........భూలోక వాసుల ఆనందాలు

భావితరాలకు నిధులు...........ఈ ప్రకృతి మాత వనరులు

ENGLISH – GERMANIC LANGUAGE

K. Kavya
I B.A., Special English

Germanic is branch of Endo-European family of Languages.

Endo-European family is divided into Several branches. Nine groups of languages in this family are alive now. They are ALBANIAN, ARMANIAN, BALTO, SLAVIC, CELTIC, "GERMANIC", HELINIC, INDIAN, IRANIAN, ITALIC

Germanic language divided into three branches. North Germanic, East Germanic and west Germanic. West Germanic further divided into two branches which were High West Germanic and Low West Germanic. Old Frisian, Anglo-Saxon, Old Saxon and Low Franconian developed from the low west Germanic.

Anglo-Saxon which is also called as Old English developed into middle English and then Modern English.

English is a Germanic language due to its historical and linguistic roots.

❖ Linguistic Features:

1. Germanic Vocabulary:

English shares a significant amount of vocabulary with other Germanic languages like German, Dutch, and the Scandinavian languages.

THE INDO-EUROPEAN FAMILY OF LANGUAGE



2. Similar grammar: English grammar, such as verb Conjugation and sentence structure shows similarities with other Germanic languages.

Examples of Germanic words:

Basic Vocabulary: Words like

Father - Vater (German)

House - Haus (German)

Mother - Mutter (German)

Water - Wasser (German)

Demonstrate the Germanic roots of English

Cognates: English words often have cognates in other Germanic languages, meaning they share a common ancestor and similar meanings.

❖ Historical Development:

1. Anglo Saxon roots: English Originated from the Germanic language spoken by Anglo Saxons, who migrated to England from the continent in the 5th and 6th centuries.

2. Influence of other languages: Although English has been influenced by the other languages, such as Latin, French, and Numerous other languages due to historical events like the Norman Conquest, its core structure and vocabulary remain Germanic.

ఆహ్లాదపు సంగీతాలు

యస్. రమణి

I B. Sc. (MSTAT)

ప్రియా !

చల్లని నీ చిరునవ్వు నాకు సంక్రాంతి

ఎర్రని నీ అలక మొము నా భోగి మంట

తీయని నీ పలుకుల సవ్వడి నా ఉగాది

సరసాల నీ సరదాలు నా దసరాలు

నా పండగలన్నీ నీలోనే

నా పండిన కలలన్నీ నీతోనే

కదిలోచ్చే నీలో తిరిగి వచ్చే వసంతాలు

నడిచొచ్చే నీలో ఆనందపు దిగంతాలు

మనమిద్దరం ఒకటైతే ఆహ్లాదపు సంగీతాలు.

STANDARDIZATION OF ENGLISH

Ch. Keerthi Sankar
I B.A., Special English

The Standardization of English refers to the process of establishing a Common Set of rules, norms, and Conventions for the language. This includes:

- Orthography (Spelling) : Agreed upon spellings for the words.
- Grammar : Rules governing sentence structure.
- Vocabulary : Accepted words and meanings.
- Pronunciation : Common pronunciation and the guidelines.

Standardization helps ensure clarity, consistency and effective communication etc.

It's influenced by factors like education, media and cultural exchange across the different regions.

Several factors Contributed to this:

- Historical factors
- The Norman Conquest (1066)
- French Influence on English language and Spelling.

The printing press (15th Century):

Mass production of books led to the Standardized Spelling and vocabulary.

- The Renaissance and Enlightenment:

Increased use of English in literature, and education and Science.

Mass Media :

Standardized language is used in newspapers, on radio and television.

linguistic Factors:

Dictionaries:

The works like Samuel Johnson's - "A Dictionary of the English language" (1755) and "Noah Webster's." -"An American Dictionary of the English language" (1828) helped to Codify the English vocabulary and Spelling.

Grammar books:

Texts like Robert Cowth's, *'A short Introduction to English Grammar'* (1762) established rules for the Grammar and syntax.

Style Guides :

The guides like King James Bible (1611) and Later style manuals (eg:- Chicago Manual of style) promoted consistency in writing and publishing.

Historical Development:

- Old English (450-1100) the Germanic roots and the dialects.
- Middle English (1100-1500) influence of Norman Conquest, French and Latin.
- Early Modern English (1500-1800) emergence of the Standardized forms.

Standardization process : This involved several Stages like :-

- Codification
- Prescription
- Institutional Support
- Adaptation to Change
- Variation and diversity.

Characteristics of standardized English :

- Spellings for words
- Standard grammar and Vocabulary
- Pronunciation
- Formal tone
- Objective language and Clear structure

This enables effective Communication while Speaking and understanding the formal Language.

ఏదీ నీ ఆహ్వానం

Navya

III B. A. (SHT)

నా ఆగమనానికి ఏది నీ ఆహ్వానం

చైత్రమా.....? ఇది కాల మహిమా....?

నీ అజాగృతమా ?

పచ్చని తోరణాలు కట్టి, వేప పూతలద్ది

మామిడి చిగుళ్ళు ఇచ్చి

కోయిల జావలీలు వినిపించి

చెరకు, పుల్లని చింతపండు

బ్రహ్మ ఫల రసాలు వడ్డించి

వింత వింత శోభలతో

పక్షుల కువ కువల తో

వసంతాన్నంతా గుమ్మరించి పోదామంటే..... ఏదీ నీ ఆహ్వానం ?

ఎటు చూసినా పొగల సెగల కాలుష్యం

దుమ్ము దూసరాలతో నైరాశ్యం కమ్మిన వృక్ష నేస్తాలు

పచ్చదనాన్ని పణం పెడుతున్న జనాలు

ప్రకృతి పై సుకృతాలెన్నో చేద్దామంటే

చైత్రమా ఏదీ నీ ఆహ్వానం.

3. ఏ పఠితల ఆస్వాదనా శక్తి

ఇనుమడింపజేసి వినుతికెక్కి

ఏ కచ్చపీ సుస్వరం నింపించి

అక్షర రాగాల నాలపించే

ఏ తెలుగింటి విశ్వాసమును పొంది

ఆత్మబంధువు వలె అలరుచుండి

నీ రాకకై ఎదురుచూచడి వారి

ఎదలపై సాహితీసుధలు జల్లై

అదే పాటక దేవుళ్ళ కాలయము

అదియే బలరామ ఋషి గారి ఆశ్రమము

అట్టి కవితలకి ఈ వంద సంవత్సరాల ఏండ్ల

పర్వమరుదెంచె నుతియింప సర్వజగతి

నిరాశైన కోరిక

ఎం విజయలక్ష్మి

III B. A. (SHT)

గుణంలో రాముడు

రూపంలో మన్మధుడు

మాత్సర్యంలో నారదుడు

గానంలో తుంబురుడు

పరిష్కరణలో శ్రీకృష్ణుడు

తెలివిలో తెనాలి రామకృష్ణుడు

స్వార్థంలో కంసుడు

వేదంలో పండితుడు

స్ఫూర్తిలో వివేకానందుడు

దానంలో కర్ణుడు

దేశానికి సైనికుడు

ఎన్ని గుణాలు కలిసిన వాడు రావాలని నీ కోరుకుంటే

తీరా వచ్చినవాడు రాక్షసుడు.

ఆడజన్మ

Esther

II B.A., Spl. Telugu

ఆడజన్మ అందమైన దీపం

శాపం అని అనుకోకు

శాపం అని తలిచారా మహా పాపం

మనం జై హింద్ అనే పలికే భరతమాత స్త్రీయే

వందనం అని పలికే తెలుగు తల్లి స్త్రీయే

సర్వపాపాలు కడిగే నదీమ తల్లులు స్త్రీలే

అన్నం పెట్టే అన్నపూర్ణ స్త్రీయే

అభయమిచ్చే ఆధిశక్తి స్త్రీయే

న్యాయాన్ని చెప్పే న్యాయదేవత స్త్రీయే

ఈ స్త్రీలందరిని మోయు భూదేవి స్త్రీయే

స్త్రీ తోనే కూడి ఉంది శాశ్వతమైన బంధం

స్త్రీతోనే కూడి ఉంది ఆప్యాయత అనుబంధం.

అమ్మ

Sandya,
II B. A., Spl. Telugu

మధురమైన పిలుపు అమ్మ

మదిలో నిలిచేది అమ్మ

మమతను పంచేది అమ్మ

బాధను పంచుకునేది అమ్మ

ధైర్యాన్ని ఇచ్చేది అమ్మ

మంచి కోరేది అమ్మ

మాయ ఎరుగనిది అమ్మ

ఆనంద నెలవు అమ్మ ఒడి

అనురాగ కొలువు అమ్మ ఒడి

కన్నీటిని తుడుస్తుంది అమ్మ

కరమును అందిస్తుంది అమ్మ

మనలను మలచిన మాతృమూర్తి ఋణం

ఎప్పటికీ తీర్చలేము.

మాట

Chinnari
II B. A., Telugu

నరాలు ఉన్న మనిషి కొట్టే దెబ్బ కంటే

నరాలు లేని నాలుక కొట్టే దెబ్బలు

జీవితాంతం గుర్తుండిపోతాయి

దెబ్బ వంటిపై పడుతుంది

మాట జీవితంపై పడుతుంది

దెబ్బ తనువుకు గాయం చేస్తే

మాట మనసుకు గాయం చేస్తుంది

దెబ్బ తగిలిన భాగానికే బాధ కానీ

మనసుకి తగిలిన మాట గుండెల్ని చీల్చివేస్తుంది.

మంచి మాట గుండె లోతుల్ని కదిలించి వేస్తే

చెడ్డ మాట గుండెను చీల్చి వేస్తుంది

కాళ్లు పట్టుకున్న కరగని కర్కశ హృదయం ఉంటారు

కంటితడికే కరిగిపోయే కరుణామూర్తులు ఉంటారు

చెడులో కర్కశులై

మంచిలో కరుణామూర్తులై

కాలం గడపాలి, కడపటి దాకా

ఆదర్శం అవ్వాలి, అంతిమశ్వాస విడిచే దాకా

మన తెలుగు అందం

K. Padmavathi

I B. A., Telugu

మల్లెపూల సుగంధం

చూసారా ఈ అందం

పొందాలా ఆనందం

తల్లి ప్రేమ తీయదనం

తెలుగు భాష కమ్మదనం

తెలుగు మాట వెలుగుదనం

మనిషిలోని మంచితనం

మన వీరుల గొప్పతనం

మాసిపోనివి మాయలేనివి మరపురానివి

ఎగసే అలలా ఎంతో ఎదిగినది తెలుగు

విరిసే పుష్పంలా పరిమలిస్తుంది తెలుగు

సంపంగి వాసనలా వ్యాపిస్తుంది తెలుగు

నిశ్చయముగా స్థిరమైనది తెలుగు

మునిగిపోతి మునిగిపోతి తెలుగు వాహిని యందు

తేలాలని లేదు పైకి రావాలని లేదు.

LANGUAGE RELATIVES: HINDI AND ENGLISH

Sk. Sumayya Amina
I B.A., Special English

Separated by writing systems, grammatical structures, vocabularies and pronunciations, connected through their shared ancestor language, Hindi and English are undeniably two of the most spoken languages in the world, having above 300 million native speakers each. While Hindi is widely spoken in the Indian subcontinent, English is primarily spoken in the United States, the United Kingdom, Canada, Australia, New Zealand.

Though Hindi and English differ by their distinct writing styles, grammatical structures, vocabularies and pronunciations they are connected by their shared ancestor, the Proto-Indo-European language (PIE). It is the mother language or which is also known as the proto language of the Indo-European language family. This language family consists of around twelve branches, of which eight branches (or daughter languages) are alive today. The other languages have gone extinct.

Hindi and English both come from the same language family which is the Indo-European family of languages but have evolved from different daughter languages of the family. Hindi evolved from the Indo-Iranian branch, while English developed from the Germanic branch of the Proto-Indo-European language.

Let's discuss the detailed origins of Hindi and English languages from the PIE. Hindi developed from the Indo-Aryan sub branch, which stemmed from the Indo Iranian branch of PIE.

The earliest form of Hindi is believed to have originated from Vedic Sanskrit, an ancient Indo-European language that was spoken in the Indian subcontinent. Over time, Vedic Sanskrit developed into Prakrit, a group of languages spoken in different regions in India. From Prakrit, Shauraseni Apabhramsa emerged, which is considered a direct ancestor of Hindi and Urdu. During the Delhi Sultanate, Persian words and

grammatical structures were adopted into the local dialects, eventually leading to emergence of Hindustani. Hindustani is the ancestor of both modern Hindi and Urdu. Hindi and Urdu share a common linguistic base but have developed literary and stylistic variations. Hindi continues to evolve and incorporate new words and phrases from other languages.

English comes from the Germanic branch of the Indo-European language family. The Germanic branch evolved into three sub branches: North Germanic, East Germanic and West Germanic. Languages like Swedish, Danish, Gothlandic, Norwegian, Icelandic, Faroese and Gothic evolved from the North and East Germanic languages. The West Germanic group of languages further developed into two groups, namely High West Germanic and Low West Germanic. Over time, the Low West Germanic group branched out into four languages, namely Old Frisian, Anglo-Saxon (also known as Old English), Old Saxon and Low Franconian. Anglo-Saxon which is also known as Old English developed into Middle English, which further evolved into Modern English which we speak and write in the present day.

Both Hindi and English have borrowed words from each other and from other languages within the Indo-European language family.

Below is a table showing the loanwords that entered the English language, their Hindi words and their meanings.

Loan Word	Hindi Word	Meaning
Jungle	Jangal	Wasteland/wilderness
Thug	Thag	Robber/thief
Pyjama	Payjama	A pair of comfortable trousers
Loot	Lut	Steal

Chutney	Chutney	A spread or thick sauce of Indian origin that is used as a condiment
Bungalow	Bangla	A house built in the Bengali style
Bangle	Bangri	Bracelet

As Hindi and English have a common ancestral known as Proto-Indo-European language, which lead to some similarities in grammar, vocabulary and even the order of words in sentences. For example, in vocabulary, some words share common origins like, ‘naam’ in Hindi is related to the word ‘name’ in English. In grammar, both languages use verbs in sentences, have a ‘subject-verb-object’ word order in simple sentences, and have a relatively free word order, allowing for some flexibility in sentence structure.

In conclusion, we can say that Hindi and English are related to each other by sharing a common ancestral language, vocabulary and grammatical features.

మంచి

M. Leela

I B.A., Political Science

- ❖ నిరంతరం పుట్టే చిగురాశ

నిరంతరం వెలిగే దీపం

మనిషికి ముఖ్యం

మంచి మాట

మంచి ముత్యం

మాసిపోవు

మారిపోవు

మానవుని లోని అంతఃభరణము

మానవత్వం సేవా సహాయ ప్రతిరూపం మానవత్వం

జీవకోటిపై ఉండాలి దయాదాక్షిన్యం

మనిషి మనిషే అనటానికి రుజువు మానవత్వం

- ❖ కాలం నిద్ర అయితే

కవిత మధుర స్వప్నం

మనిషికి హాయిని ఇచ్చేది నిద్ర

మనసుకు శాంతినిచ్చేది కవిత

మంచిని మరువకూడదు

చెడులో చేరకూడదు

కష్టాలకు కృంగిపోకూడదు

కన్నీళ్ళకు లొంగిపోకూడదు

ఎగసిన అల

ఎదిగిన మనిషి

ఎగసిన అలా నిలవదు

ఎదిగిన మనిషి నిలుస్తాడు అందరి మనసులో

- కోరికలతో కర్తవ్యము మరువకు

ఆశలతో ఆశయము మరువకు

మంచికి మరణం లేదని మరువకు

బాధ్యతలను మాత్రం విడువకు

మన ఐక్యతే మన దేశ దనం

సహాయ గుణం మన ఐశ్వర్యం

నీతి మన అంతస్తు

న్యాయం మన మతం

మానవత్వం మన కులం

భరతజాతి మన జాతి

భారతీయులం మనమందరం

ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళా సాధికారత

Varalakshmi
I B.A., Political Science

ప్రజాస్వామిక వ్యవస్థ:

ప్రజాస్వామిక వ్యవస్థ అనగా ప్రజల చేత ప్రజల కొరకు నియమింపబడిన వ్యవస్థ ప్రజాస్వామిక వ్యవస్థ అగును. దీని అర్థము ఏమనగా ప్రజలే స్వతంత్రులై తమకు నచ్చిన వారిని తమంతట తాము తమ ఓటును వేసి ఇష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థను ఎన్నుకునే వారు ఇందులో భాగస్వాములు ప్రజలు లేనిదే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడదు ఒక్క మాటలో చెప్పాలంటే అందరూ కలిసి స్వచ్ఛందంగా ఎన్నుకునేదే ప్రజాస్వామిక వ్యవస్థ.

ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళలకు ప్రధానమైన స్థానము కలదు పురుషులతో పోల్చి చూసినట్లయితే మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత కనిపిస్తుంది. వీరికి మొదటగా -

- మహిళలకు రిజర్వేషన్లు జారీ చేయడం
- వీరిని గ్రూపులుగా నియమించి వీరికి చేయూతనివ్వడం
- ఇతర దేశాలతో పోల్చి చూసినట్లయితే మన భారత దేశపు స్త్రీలకు గౌరవం అంతా ఇంతా కాదు
- కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు ఇవే కాకుండా ప్రతి విషయములో మహిళ నుండి నేర్చుకోవలసిన కొన్ని విషయాలు మనం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది
- ఈనాడు పురుషులతో పోల్చి చూస్తే ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళలు ఎందులోనూ తక్కువ కారు ఉదాహరణకి 16 సంవత్సరాలు గల మలాలా అను మహిళ క్రూరమైన తాళిబండ్ల దాడిని ఎదుర్కొని నిలిచింది.

ఏమైనా చూసినా ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళలకు గల సాధికారత తెలియు చున్నది నమస్కారానికి ప్రతి నమస్కారం సంస్కారం అనునది సూక్తి ఈ సూక్తిని అనుసరించి మొదట మనం మహిళలను చూసి గౌరవిస్తేనే వారికి గౌరవం మనకు గౌరవం. అప్పుడే ఆ మహిళ ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో నిలబడగలరు.

ఒకవైపు మహిళ తాను పతనం అవుతూ మరోపక్క ప్రకృతి ధర్మాన్ని నిలబెడుతుంది, ప్రతి చోటా దేవుడు ఉండలేక ఒక అమ్మను సృష్టించాడు అంటారు. అటువంటి మహిళకు ఈనాడు ప్రజాస్వామిక వ్యవస్థలో ఆమె కలలు ఎంతవరకు నెరవేరుతున్నాయి, ఆమెకు ఉన్న గౌరవం ఎలాంటిది అనునది మనం గమనించవలసిన విషయము. ఒక్క పురుషుడే కాదు ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళ కూడా తన ధైర్యాన్ని చూపిస్తుంది. ప్రతిరంగములో అనగా డాక్టర్ లాయర్ టీచర్ ఇలా ఒకటేమిటి ప్రతి రంగంలో పురుషులతోపాటు కాదు పురుషుల కంటే ఎక్కువగానే ప్రాచుర్యము పొందుతున్నారు.

ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళా సాధికారత :

ఒక మహిళ తాను తల్లి అయిన నాడు సంపూర్ణమైన మహిళ అని అనుకుంటుంది, కానీ మహిళ ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో ఏదైనా సాధించినప్పుడే ఆ మహిళకు పరిపూర్ణమైన ఆనందం కలుగుతుంది. ఒక రచయిత్రిగా మొల్ల విజయం ఎందరికో స్ఫూర్తిదాయకం. నైటింగేల్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన సరోజినీ నాయుడు విశ్వవిఖ్యాతమైన మహిళ. ఈ విధంగా ఎందరో మహిళలు ప్రజాస్వామిక వ్యవస్థలో అరుదైన ధైర్య సాహసాలను చూపి తమ పాత్రను నిలబెట్టుకోగలిగారు.

ఈనాడు పురుషుడు రాజకీయాలలో చేరుతున్నాడు మహిళలు వారికి దీటుగా రాజకీయాలలో చేరి దేశ సేవ చేస్తున్నారు. ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో మహిళకు గౌరవం ఇచ్చినట్లయితే, మంచి పరిపాలనా ప్రభుత్వాలు కూడా ఏర్పడతాయి. ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో పురుషులు స్త్రీలు ఇద్దరూ ముఖ్యమైన పాత్రని పోషిస్తున్నప్పటికీ మహిళ తాను ఎంతమందిలో ఉన్నా తన ప్రాముఖ్యాన్ని మనకు ఏదో ఒక రంగంలో తెలియజేయుచున్నది.



నాన్న..... అంటే.....

కె. అరుణాబాయి

II B. A. (FE)

ఉద్యోగం అంటూ ఉదయాన్నే లేచి వెళ్లే "నాన్న"
ఇంటిపట్టున ఉండలేడు.....
కంటి నిండా నిద్రపోలేడు......
ఇంటినే కాదు, అందరినీ ఒంటి స్తంభంలా మోస్తున్న నాన్న
ఎప్పుడూ ఒంటరి వాడే.....
సంపాదనంతా కుటుంబానికే వెచ్చించి
మిగిలినది దాచి పిల్లల్ని మెరుగు పట్టడం కోసం
పదును పెట్టడం కోసం ఆంక్షలు శిక్షల్ని రచించి
తాను శత్రువై ఇంటా బయట నిరంతర పోరాటం చేసే
నిస్వార్థయోధుడు నాన్న
ఎవరక్కడ అని అధికారం చెలాయించే నాన్నే
గనుక ఒక్క క్షణం మనసు మార్చుకొని
నా సంపాదన నా ఇష్టం అనుకుంటే.....
అమ్మ కొవ్వొత్తి లా కరిగిపోతూ వెలుగునిస్తుంది
నాన్న అగ్గిపుల్ల ఆ వెలుగుకు నాంది నాన్న
అమ్మ జీవం పోస్తే ఆ జీవానికి జీవితం ఇచ్చేది నాన్న
ఓర్పుకు మార్పుకు మార్గదర్శి నాన్న
జీవిత పాఠాలు నేర్పే మొదటి గురువు నాన్న
నీతికి నిజాయితీకి నిదర్శనం నాన్న
నీవున్నతికి సోపానాలు వేసేది నాన్న
నీ సంతోషమే తన సంతోషంగా భావించేది నాన్న

ఆపదలో ఆసరాగా నిలిచే నేస్తం నాన్న
నీ ఆశలకు ఆయువుని ఊహలకు ఊపిరిని నింపేది నాన్న
నీ కలల సహకారానికి ప్రాకారాలను నిర్మించేది నాన్న
అందుకే నాన్న కన్న కలల సహకారానికి కృషి చెయ్యి
తుది శ్వాస నీవు విడిచే వరకు ఉంటారు నాన్న నీతో.....

అమ్మ

Gayatri
I B. A. Political Science

తల్లి గర్భ మందు తనువు దాల్చి
ఈ లోకమందు అడుగుడినప్పుడు
ఆ చిన్ని హృదయానికి తెలిసిన ఏకైక రూపం అమ్మ
మదిలోని భావాలకు భాషతో రూపు నిచ్చు
ముద్దు మాటలు నీకు నేర్పి ఆ భాషకు ప్రాణం పోసే తొలి పలుకు అమ్మ
అంతులేని దూరాలను చేరదలచి
తప్పటడుగులు నీవు వేయునప్పుడు
ఆ చిరు పదములకు దారి చూపు తొలి అడుగు అమ్మ
నిన్ను మించి సంతోషించు నీ ఆశలు నెరవేరినప్పుడు
బాధలు అన్నీ తానే మోస్తూ భవితను నీకందించు నిస్వార్థపు దీపం అమ్మ
కాలమే కలిసి రాక ప్రపంచమే కాదు పొమ్మన్న
అనుక్షణం నీకోసం పరితపించు ప్రేమ మూర్తి అమ్మ
జన్మ నిచ్చి సర్వ మొసగి తన తుది శ్వాసను విడిచే వరకు
నీ శ్వాసకు ఊపిరి పోస్తూ
నీ వెంటే నీడై తిరిగే త్యాగశీలి అమ్మ
రూపం లేని దైవం రూపం దాల్చి ప్రతి మదికి కనిపించదలచినపుడు
ఆ దైవం నేరుగా దాల్చిన అమృత రూపం అమ్మ

ఊహలలో ఊసులు

Drakshavali
I B.A., History

ఆకాశంలో చిరుజల్లు

మబ్బుల చాటున హరివిల్లు

అది చూడగానే విరిసే నా మదిలో పూల జల్లు

***

మామ……!   చందమామ…..!

సాయంకాలం నాకై చూస్తుంటావు

ప్రొద్దున నిద్రలేచే లోపు

మాయమవుతావు

బోసు ఆదర్శానికి

ఏసు పాప భారానికి

కాసు అవసరానికి

ఫేసు గుర్తింపుకి

సముద్రానికి దాహం లేదు

ఆకాశానికి నీడలేదు

ఎండకు వేడి లేదు

అమ్మ ప్రేమకు అంతం లేదు.

Photo Gallery

Dr. N. Shanti Sridevi, Lecturer in English





Dr. N. Vijayalakshmi, Lecturer in Telugu

Sri K. Chandrasekhar Rao, Lecturer in English

Dr. D. Dhatri Kumari, Lecturer in Telugu



Dr. P. Vijayalakshmi, Lecturer in Telugu

Dr. S. Divija Devi, Lecturer in Telugu

Students Participation

J. Madhavi, I B.Com., Taxation

D. Keziya, I B.Com., Taxation

V. Ratna Kumari, I B.Com., Taxation

K. Anjali, I B.Com., Taxation

N. Anusandhya, I B.Com., Taxation

K. Padmavathi, I B.A., Special Telugu

INVITATION
Govt. College for Women (A), Guntur
LITERARY FORUM
My RESEARCH FINDINGS
Dr. N. Santhi Sridevi (Lect. in English)
TOPIC : Indian Children's Fiction in English – An Eco Critical Study
Venue : SEMINAR HALL
DAY & TIME : 29.03.2025 (Saturday), 4 P.M to 5 P.M

ఆహ్వానం
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ.ప్ర.), గుంటూరు
సాహిత్య వేదిక (LITRARY FORUM)
పుస్తక పరిచయం :
'ఇచ్ఛామతీ తీరాన'-బిభూతిభూషణ్ బందోపాధ్యాయ
డా. యస్. విజయలక్ష్మి (తెలుగు అధ్యాపకురాలు)
విద్యార్థులు
మానస - II B.Sc., Chemistry
కె. పద్మావతి - I B.A., Spl.Telugu
అనుసంధ్య - I B.Com., Taxation
వేదిక : సెమినార్ హాల్
తేదీ & సమయం : 04.04.2025
(శుక్రవారం)సాయంత్రం 4.00 గం. నుండి 5.00 గం. వరకు.

Your Opinion on this Issue Please

GOVT. COLLEGE FOR WOMEN (A)

GUNTUR. A.P.

LITERARY FORUM

A Platform for Nurturing and Showcasing Literary Talent

LaLit

YEAR: 2024 Quarter: 4 (October-December) Vol: 2 ISSUE: 8